WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 02 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 123
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

**వరుసగా రెండోసారి ఎన్నిక.. మోడీ అభినందన**

సిడ్నీ,మే3(సాక్ష్యం): ఆస్ట్రేల్రియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు(76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో

మిగతా 2 లో..



## బెంగళూరులో ట్రాఫిక్ చిక్కులకు చెక్

**మే 15ను అమల్లోకి ఎల్లో మెట్రో లైన్**

బెంగళూరు,మే3(సాక్ష్యం): ఐటీ- పరిశ్రమ విస్తరణతో ఇండియన్ సిలికాన్ వ్యాలీగా గుర్తింపు తెచ్చుకున్న బెంగళూరులోని -టె-క్కీలను చాలా కాలంగా పీడిస్తున్న ట్రాఫిక్ విషయంలో శుభవార్త చెప్పింది. సరైన మెట్రో కనెక్టివిటీ లేకపోవటం కూడా చాలా మంది సొంత వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితిని కల్పిస్తోంది.

మిగతా 2 లో..

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

## దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం

**దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం**

**మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ**

**అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం**




న్యూఢిల్లీ,మే3(సాక్ష్యం): మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల

మిగతా 2 లో..

# జోరుగా వర్షం..

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్ష బీభత్సం**

## ఈదురుగాలులతో పాటు రాళ్ల వర్షం



హైదరాబాద్,మే3(సాక్ష్యం): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం జోరుగా కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోత, ఎండతీవ్రత, వేడితో బాధపడిన నగరవాసులకు ఉపశమనం లభించింది. ఉప్పల్, రామంతాపూర్, మేడిపల్లి, బోడుప్పల్ లలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి జోరువాన కురిసింది. ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్, బాగ్ లింగంపల్లి, రామ్‌నగర్, విద్యానగర్ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, నాగారం

మిగతా 3 లో..

## మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ

న్యూఢిల్లీ,మే3(సాక్ష్యం): జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రవాద ఘటన జరిగిన తర్వాత ఈ సమావేశం జరగడం ఆసక్తికరంగా మారింది.

మిగతా 2 లో..

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

## రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



హనుమకొండ,మే3(సాక్ష్యం): ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం

మిగతా 2 లో..

## మిలస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా చూడాలని సీఎస్ ఆదేశం
- హైదరాబాద్ చేరుకున్న మిస్ కెనడా సుందరి



హైదరాబాద్,మే3(సాక్ష్యం): ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి -టె-లికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇటివల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్ల పై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటు-వంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు- చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హోటల్స్, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి

మిగతా 2 లో..

# కేంద్రం కులగణన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం విజయం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



ఖమ్మం,మే3(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు-కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు- తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- ఈనెల 5న హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- **కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,మే3(సాక్ష్యం): రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ ,

మిగతా 3 లో..

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన



హైదరాబాద్,మే3(సాక్ష్యం): పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు

మిగతా 3 లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

## సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి

**హిమాయత్ నగర్‌లో పంపిణీ ప్రారంభించిన మంత్రి**

హైదరాబాద్,మే3 : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు

మిగతా 3 లో..



# సంపాదకీయం

## మద్య నియంత్రణతోనే నేరాలకు అడ్డుకట్ట!

భారీగా మద్యం అమ్మకాలు సాగాలన్నదే ప్రభుత్వాల లక్ష్యంగా ఉంది. మద్యంతో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రభుత్వాలు గమనించడం లేదు. మద్యం ఆదాయంతో కిలో రూపయి బియ్యం, పెన్షన్లు ఇవ్వడానికి, ఉచి పథకాలకు ప్రభుత్వాలు అలవాటు పడ్డాయి. అందుకే మద్యనిషేధాన్ని అమలు చేయడం లేదు. తాగి చచ్చినా ఫర్వాలేదు... మద్యం అమ్మకాలు సాగాలి.. ఆదాయం పెరగాలన్న ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఇందుకు భిన్నంగా లేవు. నిజానికి ఉచిత పథకాలు ఆపితే మద్యం అమ్మకాల వైపుచూడాల్సి రాదు. తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలపై అదుపు లేకుండా పోతోంది. మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయ వనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది. విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అకృత్యాల కట్టడికి ఏం చేయాలన్నది చర్చించాలి. మహిళలపై లైంగిక నేరాలు, అత్యాచారాలకు పాల్పడు తున్న వారిలో మద్యం మత్తులో ఉన్నవారెందరన్నది గణాంకాలు తీయాలి. అలాగే ఎక్కడపడితే అక్కడ మద్యం లభిస్తోంది. దీనికి తోడు గంజాయి లభ్యత కూడా పెరిగింది. చెడు సావాసాలతో మత్తులో మునిగి నేరాలకు పాల్పడుతున్నారు. దీనికంతటకీ నిరుద్యోగం, పనులు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఇవన్నీ అరికట్టేందుకు ఏం చూయాలో ఆలోచించి ముందుకు కదిలితేనే నేరాలను అరికట్టగలం. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడుతోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చినప్పుడు నాటి సిఎం జగన్ హామీ ఇచ్చి డొల్ల కంపెనీల బ్రాండ్లతో వేలకోట్లు సంపాదించారు. మద్యం కుంభకోణంపై ఇప్పుడు సిట్ విచారణ సాగుతోంది. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. పార్టీ ఏదైనా.. కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు. అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగు తున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. ఏదైనా అరాచక సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్నపిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. పోలీసలు దర్యాప్తుల్లో ఇదే తేలుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగదుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించుకోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. అందువల్ల యువతకు పని కల్పించడం, ఖాళీగా లేకుండా చూడడం, మద్యంపై నియంత్రణ విధించడం అవసరం అని పాలకులు గుర్తించాలి.

## మిలస్ వరల్డ్ పోటీలకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

భద్రతను కల్పించాలన్నారు. పోటీ-దారుల కోసం సవివరమైన బుక్‌లెట్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.



డీజిపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఇతర అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారంభమయింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి హైదరాబాద్ కు చేరుకుంటారు. మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు శనివారం సాయంత్రం చేరుకున్నారు. శంషాబాద్ కు చేరుకున్న మిస్ కెనడా కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు.



# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

మొదటిపేజీ తరువాయి..

బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు.
ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు-ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నప్పుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ – ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్



పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం



మొదటిపేజీ తరువాయి..

శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు.
మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.



## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

మొదటిపేజీ తరువాయి..

ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన




అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో ఆల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు.ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## బెంగళూరులో ట్రాఫిక్ చిక్కులకు చెక్

మొదటిపేజీ తరువాయి..

అయితే ప్రస్తుతం బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్కీలకు ఒక శుభవార్తను ప్రకటించింది. చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న మెట్రో ఎల్లో లైన్ మే 15 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- నమ్మ మెట్రో వెల్లడించింది. ఈ రూటు- ఆర్వీ రోడ్ నుంచి బొమ్మసంద్ర వరకు ప్రయాణికులు సులువు చేయనుంది. అలాగే ఎలక్ట్రానిక్ సిటీ- ప్రాంతంలో నివసించే లక్షల మంది ఐటీ ఉద్యోగులకు ఎల్లో లైన్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనుంది. కొత్తగా మెట్రో




ఎల్లో లైన్ రూటు- అందుబాటు-లోకి రావటం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గటంతో పాటు- ఉద్యోగులకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ వంటి దిగ్గజ -టె-క్ కంపెనీల ఆఫీసులు ఉన్న ఈ ప్రాంతంలో రద్దీ సమస్యలు తగ్గనున్నాయని అధికారులు చెబుతున్నారు. బొమ్మసంద్ర నుంచి ఎలక్ట్రానిక్ సిటీ-కి కేవలం 6 కిలోమీటర్ల దూరం ఉండటంతో మెట్రో కనెక్టివిటీ- ద్వారా కేవలం కొన్ని నిమిషాల ప్రయాణంతోనే గమ్యస్థానానికి చేరుకోవచ్చని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఫిబ్రవరి 14న చైనాలో తయారైన 6 కోచెస్ బెంగళూరుకు చేరుకున్నాయి. త్వరలోనే ఇలాంటివి మరో ఆరింటిని తీసుకురానున్నట్లు- అధికారులు చెబుతున్నారు. ఈ రూట్ స్టార్ట్ అయితే ప్రయాణికులు ఇండస్ట్రియల్ హబ్, రెసిడెన్షియల్ హబ్ మధ్య ప్రయాణం సుగమం అవుతుందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి.

## మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఉగ్రదాడిపై ఇరువురు నేతలు చర్చించినట్లు- అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ నివాసంలో దాదాపు 30 నిమిషాల పాటు భేటీ కొనసాగింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తొలిసారిగా ఇరువురు నేతలు కలుసుకున్నారు. భారత్, పాకిస్తాన్‌పై దాడి చేస్తుందని, పీఓకేని స్వాధీనం చేసుకుంటు-ందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యతన ఏర్పడింది. ఇటీవల, జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. పాకిస్తాన్‌కి చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐ ప్రమేయం ఉన్నట్లు- స్పష్టంగా తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

## బడుగువర్గాల ఆశాజ్యోతి దామోదరం

### 7న సంజీవయ్య వర్ధంతి వేడుకలు: విహెచ్

హైదరాబాద్,మే3(సాక్ష్యం): బడుగు బలహీనవర్గాలకు చెందిన నేత దామోదర సంజీవయ్య అని మాజీ ఎంపి వీ. హనుమంతురావు కొనియాడారు. శనివారం నాడు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మే 7వ తేదీన దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడానికి పార్టీ ముఖ్య నేతలు అంతా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. దామోదర సంజీవయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహా ఆవిష్కరణ కోసం అదే రోజు వారి గ్రామానికి వెళ్తున్నానని తెలిపారు. సొంత ఇల్లు లేని ఏ-కై-క ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య అని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో బలహీన వర్గాల కోసం దామోదర సంజీవయ్య ఎనలేని కృషి చేశారని ఉద్ఘాటించారు. నెక్లెస్ రోడ్డులో ఉన్న సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా హాజరుకావాలని హనుమంతురావు కోరారు.

## హరిరామ్ ఆస్తులపూ ఎసిబి ఆరా

### హరిరామ్ వెనక ఉన్న వారి కూపీలాగే యత్నం

హైదరాబాద్,మే3(సాక్ష్యం): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈఎన్‌సి హరిరామ్ ఏసీబి కస్టడి కొనసాగుతోంది. ఇప్పటికే హరిరామ్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈఎన్‌సీ హరిరామ్ ను ఐదు రోజుల పాటు కస్టడీకి అనుమతిచ్చింది కోర్టు. శుక్రవారం హరిరామ్ ను చంచల్‌గూడ జైలు నుంచి ఏసీబి కస్టడులోకి తీసుకుంది. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్ ఆస్తులపై ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 కోట్ల రూపాయల ఆస్తులను గుర్తించింది ఏసీబి. బహిరంగ మార్కెట్ వీటి విలువ పదిరెట్లు-. వంద కోట్లకు పైగా హరిరామ్ ఆస్తులను గుర్తించింది ఏసీబి. మంగళవారం వరకు హరిరామ్ ను ఏసీబి విచారించనున్నది. కస్టడీలో భాగంగా హరి రామ్ కు చెందిన లాకర్లను ఓపెన్ చేయనున్నది ఏసీబి. లాకర్లు ఓపెన్ చేస్తే హరీ రామ్ ఆస్తుల విలువ పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఇంత భారీ స్థాయిలో ఆస్తులను కూడా పెట్టిన హరిరామ్ వెనకాల ఉన్నది ఎవరు అన్న కోణంలోనూ విచారిస్తోంది ఏసీబీ. హరి రామ్ ఇంట్లో సోదాల సమయంలో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల వివరాలు సేకరిస్తోంది. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పై ఉన్న పేర్లు, వారితో ఉన్న సంబంధాలు పై ఆరా తీస్తున్నారు అధికారులు. హరిరామ్ కు పలువురు బినామీలు ఉన్నట్లు-గా గుర్తించారు. బ్యాంకు అకౌంట్లు-, డాక్యుమెంట్ల, బినామీలతో ఉన్న ఆస్తులు వివరాలను రాబట్టనున్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం
### మండిపడ్డ ఎంపి డికె అరుణ

మహబూబ్‌నగర్,మే3(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్ల మృతి

### మలేషయాలో ఉన్న తండ్రిని రప్పించేలా కెటిఆర్ ఏర్పాట్లు

హైదరాబాద్,మే3(సాక్ష్యం): నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెంబి మండలం లోతేర తండాకు చెందిన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, బాణావత్ అశ్వినీలు శుక్రవారం ఎంసెట్ పరీక్ష రాసి తిరిగే సమయంలో ఆర్మూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బాధిత కుటుంబానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చిన కేటీఆర్, మృతుల తండ్రి బాణావత్ రెడ్డి ఉపాధి నిమిత్తం మలేషియాలో ఉ ండటాన్ని గమనించి, వెంటనే ఆయనను తెలంగాణకు తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి దాకా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల మేనమామ కుటుంబానికి అండగా నిలిచి, వైద్యులు, అధికారులు, పోలీసులతో సమన్వయం చేసి మరణాంతర పక్రియను వేగవంతం చేశారు. అనంతరం మృతదేహాలను అంబులెన్స్ ద్వారా స్వగ్రామం లోతేర తండాకు తరలించి, అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోయిన మంజుల, అశ్వినీలు భవిష్యత్తులో ఎంతో సాధించగలిగే విద్యార్థినులు అని, వారి మృతి తీరనిగాయమన్నారు. విదేశాల్లో ఉన్న తండ్రిని వెంటనే రావాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో కేటీఆర్ తక్షణ చర్యలు చేపట్టారని తెలిపారు.

## గృహనిర్మాణశాఖకు మంచి పేరు తేవాలి: పొంగులేటి

హైదరాబాద్,మే3(సాక్ష్యం): గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు. ఇళ్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత వాడుతున్నాం. ఫేజ్-1 నుంచి ఫేజ్-4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలి. అర్హులను ఎంపిక చేసేటప్పుడు అన్ని విషయాలూ పరిశీలించాలి. ఇళ్ల నిర్మాణంలో చిన్న ఫిర్యాదు వచ్చినా ఊరుకునేది లేదని పొంగులేటి తెలిపారు.

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం

హైదరాబాద్,మే3(సాక్ష్యం): పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

మొదటిపేజీ తరువాయి..

ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉ పయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

మొదటిపేజీ తరువాయి..


హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని



అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయి హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

# జోరుగా వర్షం..

ప్రాంతాల్లో వరుణుడు విలయ తాండవం చేశాడు. సాయంత్రం వేళ ఒక్కసారిగా చల్లబడిన వాతావరణంతో భాగ్యనగరవాసులు ఉపిరి పీల్చుకున్నారు. సాయంత్రం వేళ వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు ఈదురుగాలులు, వర్షంలో చిక్కుకున్నారు. ఈసీఐఎల్ పరిధిలో ఈదురుగాలులతో పాటు రాళ్ల వర్షం కురిసింది. కాప్రా పరిధిలోని పలు కాలనీల్లో ఈదురుగాలులకు కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి. అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేశారు.విద్యానగర్, అడిక్‌మెట్, గాంధీనగర్, బోలక్‌పూర్, కవాడీగూడా ప్రాంతాల్లో ఈదురు గాలులతో వర్షం మొదలైంది. తెలంగాణలోనూ పలుచోట్ల వర్షాలు పడుతున్నాయి. ఉ పరితల ఆవర్తన ద్రోణి కారణంగా గత 2 రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. ఈ అకాల వర్షాలు, ఈదురుగాలులతో చాలాచోట్ల మామిడి కాయలు రాలి చాలా నష్టం వాటిల్లుతోంది. అటు కల్లాల్లోని ధాన్యం తడిచి నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. గాలివాన బీభత్సానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో రేకులు ఊడిపడ్డాయి. దక్షిణ భాగం వైపు కొత్తగా నిర్మించిన ప్రధాన ముఖద్వారం వద్ద రూఫింగ్ షీట్లు కింద పడిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల ప్రధాన ముఖ ద్వారం పైకప్పు భాగాలు ఒక్కసారిగా ఊడిపోయాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రైల్వే పోలీసులు, స్టేషన్ సిబ్బంది ప్రయాణికులను అప్రమత్తం చేశారు. అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు



తీసుకున్నారు.సికింద్రాబాద్‌లో సాయంత్రం కురిసిన అకాల వర్షానికి భవన నిర్మాణానికి అమర్చిన సెంట్రింగ్ కుప్పకూలింది. బౌద్ధనగర్ లో ఓయూ ఆర్ట్స్ కళాశాల దారిలో నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించిన సెంట్రింగ్ గాలివానకు ఒక్కసారిగా రహదారికి అడ్డంగా కూలికూలింది. దీంతో అక్కడున్న కరెంట్,ఇంటర్ నెట్ తీగలు తెగిపోయాయి. సెంట్రింగ్ కట్టెలు, ఇనుప పైపులు ఎదురుగా ఉన్న రెండు భవనాలపై పడటంతో స్వల్పంగా దెబ్బతిన్నట్లు స్థానికులు తెలిపారు. భీకరంగా వీచిన ఈదురు గాలుల మూలంగా సెంట్రింగ్ ఒక్కసారిగా కింద పడటంతో భయందోళనకు గురైనట్లు స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తు సెంట్రింగ్ కూలే సమయానికి ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ప్రమాదం జరిగినచోట చెట్లు ఉ ండటంతో సెంట్రింగ్ కట్టెలు వాటిపై వాలి పోవడంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు చెప్పారు.రోడ్డుకు అడ్డంగా సెంట్రింగ్ పడిపోవడంతో ఈ దారి వెంట వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ శాఖ, ట్రాఫిక్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ వాహనంతో రోడ్డుకు అడ్డంగా పడిన సెంట్రింగ్‌ను తొలగించే పనులు ప్రారంభించారు.పద్మారావునగర్‌లో రోడ్డుకు అడ్డంగా చెట్టు కొమ్మలు పడిపోవడంతో వాహన దారులు ఇబ్బంది పడ్డారు. కాసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కాగా వాన చినుకులు పడటం ప్రారంభం కాగానే చాలా ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే ఇలా పరిస్థితి ఉంటే వర్షకాలంలో తమ పరిస్థితి ఏంటి అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## తమిళ జాలర్లపై సముద్ర దొంగల దాడి

### 17మంది మత్స్యకారులకు గాయాలు

చెన్నై,మే3(సాక్ష్యం): చేపలు పట్టేందుకు వెళ్లిన తమిళనాడు మత్స్యకారులపై సముద్రపు దొంగలు దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం కోరమండల్ తీరంలో జరిగినట్లు తెలుస్తోంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడులోని నాగపట్నం జిల్లాకు చెందిన 30 మందికి పైగా మత్స్యకారులపై కోరమండల్ తీరంలో చేపలు పడుతుండగా శ్రీలంక సముద్రపు దొంగల గ్యాంగ్ దాడి చేసింది. ఈ దాడిలో 17 మంది గాయపడ్డారు. కోడియక్కరైకి ఆగ్నేయంగా ఫైబర్ బోట్‌లో సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులపై స్పీడ్ బోట్‌లో వచ్చిన ఆరుగురు దొంగల ముఠా పదునైన ఆయుధాలతో దాడి చేశారు. తర్వాత ఏ÷ూ పరికరాలు, ఫిషింగ్ వలలను దోచుకున్నారు. దొంగిలించిన వస్తువుల విలువ దాదాపు రూ. 10 లక్షలు బాధిత మత్స్యకారులు తెలిపారు. ఒడ్డుకు తిరిగి వచ్చిన తర్వాత గాయపడిన 17 మంది మత్స్యకారులు చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

### పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మే3(సాక్ష్యం): తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు- వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉ ంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు- వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం?

### ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
### సిఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు

హైదరాబాద్,మే3(సాక్ష్యం): ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## వర్షాలతో కల్లాల్లోనే తడిసిన ధాన్యం

### పలుచోట్ల నీట మునిగిన పంటలు

ఖమ్మం,మే3(సాక్ష్యం): రైతులకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ పక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తుంటే .. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కాంటాల కోసం రైతులు పడిగాపులు పడాల్సి వస్తోంది. రోజుల తరబడి వడ్లు కాంటా పెట్టకపోవడంతో ఆరిన వడ్లు మళ్లీ.. తడుస్తుండడంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కాంటాలు పెట్టించడంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సెంటర్లు ఏర్పాటుచేసి కాంటాలు



పెట్టేలోపే వాన పడడంతో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.. ఈ పరిస్థితుల్లో కొన్ని చోట్ల కాంటాలు పెట్టడం ఆలస్యం అయ్యింది. కాంటాలు చేయటంలో ఎక్కడా ఆలస్యం చేయడం లేదన్నారు. సకాలంలో కాంటాలు పెట్టి ఉంటే తమకు నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. మా ఆరుగాలపు శ్రమ ఫలించింది. పంట చేతికొచ్చింది. తేమ కోసం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఆరబెట్టాం. ఒకటి రెండు రోజుల్లో కాంటాలు వేస్తే ఇక ఫలితం చేతికొచ్చినట్లే..' అనుకున్న అన్నదాతలను గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం అంతులేని నష్టాన్ని మిగిల్చింది. కూసుమంచి మండలంలో నష్ట తీవ్రత అధికంగా ఉంది. చేగొమ్మ గ్రామంలో ధాన్యపు రాసులు నీట మునిగాయి. గాలిదుమారానికి ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు ఎగిరిపోయాయి. వర్షానికి ధాన్యమంతా తడిచిముద్దయింది. అలాగే, మరో 10 రోజుల్లో కోయాల్సి ఉన్న మామిడి పండ్లు కూడా ఈదురుగాలులకు నేలరాలాయి. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనూ, కల్లాల్లోనూ ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. తన ఏడాది కష్టాన్ని సుమారు గంటపాటు- వచ్చిన ఈదురుగాలి, వర్షం నేలపాలు చేశాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు.

# దయానంద్ నగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను రైల్వే అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి మే 3 (సాక్ష్యం న్యూస్)
మల్కాజ్గిరి డివిజన్ ఆర్కే నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న దయానందనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను రైల్వే ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆర్కే నగర్ కాలనీవాసుల విన్నపం మేరకు దయానందనగర్ రైల్వే స్టేషన్ పేరును ఆర్కే నగర్ రైల్వే స్టేషన్ గా నామకరణం చేయాలని అదేవిధంగా రైల్వే స్టేషన్ నుండి ఆర్కే నగర్ స్ట్రీట్ నెంబర్ 1, 2 నుండి బయటకు వెళ్లేందుకు ఒకే మార్గాన్ని ఇవ్వడంతో రోడ్లు ఇరుకుగా ఉండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని రెండు (ఎగ్జిట్) బయటకు వెళ్లే మార్గాలను ఇవ్వాలని, ఆర్కే నగర్ రైల్వే స్టేషన్ కి వెళ్లే మార్గంలో బిల్డింగ్ పై విద్యుత్ లైన్లు అడ్డుగా ఉండడంతో రైల్వే అధికారులకు ఎమ్మెల్యేకు తెలియజేయగా వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిష్కరింప చేస్తానని తెలిపారు. రైల్వే ఉన్నతాధికారులు రైల్వే స్టేషన్ ఆర్.కె.నగర్ గా పేరు మార్పుకు, రైల్వే స్టేషన్ నుండి బయటకు వెళ్లే మార్గాలు రెండు గేట్లు పెట్టేందుకు సానుకూలంగా స్పందించారు.అదేవిధంగా ఆర్కే నగర్ కాలనీ వాసులకు కోరిక మేరకు 1976 లో రైల్వే జనరల్ మేనేజర్ కె. ఎస్. రాజన్ ప్రారంభించిన నేషనల్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణి సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే, రైల్వే ఉన్నతాధికారులు, ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఏడిఆర్ఎం రెహమాన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుద్ పవర్, శశాంక్ నామ్దేవ్, అరుణ్ శర్మ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లు సురేష్ , పవన్, నాగలింగబాబు,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్, శ్రీకాంత్, నవీన్, బంటి, గోపాల్ సింగ్, లక్ష్మణ్ , మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, వంశీ, రాజశేఖర్ రెడ్డి హేమంత్ పటేల్ , ఆర్కే నగర్ కాలనీవాసులు సోమశేఖర్, రాఘవేంద్ర, కెవివిఎస్ఎస్ గుప్తా, రవికిరణ్, సాయినాథ్, శివకుమార్, శ్యామ్, సుందర్, రైల్వే అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ సీ లో విజయకేతనం ఎగిరేసిన బదిరుల విద్యార్థులు

పర్వతగిరి,మే3 (సాక్ష్యం న్యూస్):
తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమకొండ లో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు




పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. లక్ష్మీ నరసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రవేశాలు ప్రారంభమయ్యాయని, ఈనెల 25 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశం పొందినవారికి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా బోధన, బాలబాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి ఉటుందని తెలిపారు. వికలాంగుల సధరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి కార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్, కులం, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 4 పాస్ ఫోటోలు. పైన తెలిపిన సర్టిఫికేట్స్ తప్పకుండా తీసుకొని రావాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు జె. లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాల్లో 16 మంది విద్యార్థిని, విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని, ప్రథమ, ద్వితీయ స్థానాలు ఎం.భార్గవి 312/400, కె.స్రవంతి 310/400 లతో విజయకేతనం ఎగిరేసారని తెలిపారు. మా బదిరుల (మూగ, చెవిటి) పాఠశాల గత 39 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతి గృహం కల్పిస్తూన్నామని, మా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% రిజల్ట్ తో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్.ఐ.టి., జిల్లా: హనుమకొండ. ఈ క్రింది చరవాణి నెంబర్లను 9440739423, 8801117608, 8008136309 సంప్రదించాలని పేర్కొన్నారు.

# పిల్లుట్లలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ. అదే రోజు బండారి గంగాధర్ జన్మదిన వేడుక!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో 5 వ తేదీన 11



గంటలకు చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ, అనంతరం సేవ రత్న అవార్డు గ్రహీత చత్రపతి శివాజీ విగ్రహ నిర్వాహకులు, బండారి గంగాధర్ జన్మదిన వేడుకలు ఉంటాయని జన్మదిన వేడుక కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారని బి జి ఆర్ యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. జన్మదిన వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# నేడు " టిప్పు సుల్తాన్ " వర్ధంతి

## టిప్పుసుల్తాన్ మరణంలోను విజయం సాధించిన పులి

## టిప్పుసుల్తాన్ అద్భుతమైన క్రూరత్వాన్ని ప్రదర్శించగలడు

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం
ఇటీవల భారతదేశంలో ఉన్న రాజకీయ వాతావరణం చాలా దారుణంగా ఉంది.టిప్పు సుల్తాన్ గురించి మాట్లాడటం చాలా కష్టం.టిప్పు సుల్తాన్ గురించి మాట్లాడటం కొంతమందికి కోపం తెప్పిస్తుంది.బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయన చేసిన రాజీలేని పోరాటాన్ని కీర్తించదగినదిగా భావించే వారిలో ఆయన పట్ల తీవ్ర ద్వేషం కూడా ఉంది.కానీ,తన మెజారిటీ హిందూ ప్రజలను విశ్వాసం మరియు విశ్వాసం ఆధారంగా హింసించే అణచివేత ముస్లిం పాలకుడుగా ఆయనను చూసే వారిలో కూడా ఆయన తీవ్ర ద్వేషాన్ని రేకెత్తిస్తాడు.బ్రిటిష్ వారి పక్షాన ఉన్నవారి పట్ల టిప్పు తీవ్రంగా వ్యవహరించడం, సామూహిక మతమార్పిడులు లేదా ముస్లిమేతరుల ఉరిశిక్షల గురించి ఆయన గొప్పగా చెప్పుకోవడం వంటివి అతని ఆధునిక వ్యతిరేకులు తరచుగా రుజువుగా పేర్కొంటారు.కానీ అతని గురించి నిజం ఎక్కడో మధ్యలో ఉంది.టిప్పు అద్భుతమైన కరుణ మరియు దాతృత్వాన్ని చూపించగలడు,కానీ అతను అంతే అద్భుతమైన క్రూరత్వాన్ని ప్రదర్శించగలడు. ముఖ్యంగా అతను తన సొంతమని భావించని వారి పై కానీ ఈ చర్చను పక్కన పెడితే,మైసూర్ పులి కాగితపు పులి కాదు.అది కాటు వేయగలదు,గోళ్లు కోయగలదు,ఏడు సముద్రాల అవతల నుండి వచ్చిన సింహాన్ని,బ్రిటిష్ వారిని దారుణంగా చీల్చగలదు. టిప్పు సుల్తాన్ జీవిత వివరాల్లోకెళ్తే...
టిప్పు సుల్తాన్ 20 డిసెంబర్ 1751న బెంగుళూరుకు ఉత్తరాన 33 కిమీ(21 మైళ్ళు) దూరంలో ఉన్న నేటి బెంగుళూరు రూరల్ జిల్లాలోని దేవనహళ్లిలో జన్మించాడు.టిప్పు సుల్తాన్ ఫ్రెంచ్ అధికారుల వద్ద యుద్ధ విద్యలు నేర్చుకున్నాడు.15 సంవత్సరాల వయసులో,అతను తన తండ్రితో కలిసి మలబార్పై దాడి చేశాడు.తండ్రి మరణించిన తర్వాత టిప్పు సుల్తాన్ మైసూర్ యొక్క పాలకుడిగా నియమించబడ్డాడు.టిప్పు సుల్తాన్ మైసూర్ సుల్తానేట్ యొక్క ఒక శక్తివంతమైన మరియు ప్రసిద్ధ పాలకుడు.ఆయన తన సైనిక విజయాలు మరియు ఆధునీకరణ



ప్రయత్నాలకు బాగా గుర్తుండిపోయాడు.బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో ఆంగ్లో-మైసూర్ యుద్ధాలలో అతని పోరాటం చాలా ప్రసిద్ధం.టిప్పు సుల్తాన్ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో నాలుగు యుద్ధాలు (ఆంగ్లో-మైసూర్ యుద్ధాలు) చేశాడు.మొదట ఆయన వ్యతిరేకతతో,యుద్ధంలో విజయం సాధించాడు.అయితే,తర్వాతి యుద్ధాలలో బ్రిటిష్ వారు గెలిచారు.టిప్పు సుల్తాన్ రాకెట్ ఆర్టిలరీని ఉపయోగించడంలో ఒక నూతనతను తీసుకువచ్చాడు.అతను రాకెట్లను యుద్ధంలో ఉపయోగించాడు,ఇది బ్రిటిష్ వారిని ఆశ్చర్యపరిచింది.టిప్పు సుల్తాన్ సైనిక వ్యూహాలలో నైపుణ్యం పొందాడు.అతను తన సైన్యానికి ఫ్రెంచ్ శిక్షణను అందించాడు మరియు అతడు ఆధునిక ఆయుధాలను ఉపయోగించాడు.టిప్పు సుల్తాన్ తన పరిపాలనలో అనేక మార్పులు చేశాడు.అతను కొత్త క్యాలెండర్ మరియు కొత్త నాణేల వ్యవస్థను ప్రవేశపెట్టాడు.టిప్పు సుల్తాన్ తన రాజ్యాన్ని ఆధునీకరించడానికి ప్రయత్నించాడు.అతను ఫ్రెంచ్ అధికారులతో కలసి సైనిక వ్యూహాలను నేర్చుకున్నాడు.టిప్పు సుల్తాన్ తన సైన్యంలో వివిధ రకాల సైనికులను కలిగి ఉన్నాడు,ఇందులో మరాఠాలు,రాజపుత్రులు మరియు ముస్లింలు ఉన్నారు.అతను మతాల మధ్య భేదం చూపకుండా అందరికీ సమానంగా వ్యవహరించాడు.1799 మే 4న గడియారం ఒకటి కొట్టినప్పుడు ఆ రోజు చాలా వేడిగా ఉంది.క్షణక్షణానికి,76 మంది రెడ్‌కోట్‌లు నాలుగు అడుగుల లోతు కావేరిని దాటి, 73వ మరియు 74వ రెజిమెంట్ ఆఫ్ ఫుట్ స్తంభాలను అనుసరించి,శ్రీరంగపట్నం కోటలోకి దూసుకెళ్లారు.దాడి చేసిన వారు పశ్చిమ వైపు గోడను ఎక్కి,ఒక గర్జన ద్వారా కోటలోకి ప్రవేశించడానికి కేవలం 16 నిమిషాలు పట్టింది,దాని రక్షకులను ఆశ్చర్యపరిచింది.దాదాపు రెండు గంటల తర్వాత,కోట కూలిపోయింది.దాని అత్యంత ప్రసిద్ధ రక్షకుడు తన 8,000 మంది సహచరులతో పాటు అనేక తుపాకులు మరియు కత్తి గాయాలతో పడిపోయాడు.దీంతో 'మైసూర్ టైగర్' టిప్పు సుల్తాన్ గౌరవంతో కూడిన మరణంతోనూ విజయం సాధించారు.

# జనహిత సేవ ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

బొల్లారం, మే 3 : (సాక్ష్యం న్యూస్)
గంగపుత్ర సంఘం, బొల్లారం



ఆధ్వర్యంలో జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మానవ సేవే మాధవ సేవ అని, అన్ని కులాలు అన్ని మతాల కన్నా మానవత్వమే గొప్పదని, పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన గంగపుత్ర సంఘం ప్రతినిధులను, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్స్ ప్రతినిధులను ఆయన అభినందించారు.ఉచిత వైద్య శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ డాక్టర్ లు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులను అందజేశారు. సాయి జ్యోతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు జయప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, జి.శోభారాణి, నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, గంగపుత్ర సంఘం బొల్లారం అధ్యక్షుడు పూస యోగేశ్వర్, సలహాదారుడు నరహరి, ఉపాధ్యక్షుడు పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పి.ఎన్.జైరాజ్, సురేష్, పూర్ణచందర్, ఉమా మహేశ్వరి, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్..

## రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం

శేరిలింగంపల్లి, సాక్ష్యం ప్రతినిధి :
రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి,వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే-ఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు.



ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీ లు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు.యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు..సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా 5 లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా 5 లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్ బి నగర్ లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్,మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,భాస్కర్,దుపమ్ ప్రసాద్,శశి పాల్,మధు కుమార్,షకీల్ ,ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ, నరసింహా రావు,సురేందర్, సుభాష్ రెడ్డి,శేఖర్,ఆంజనేయులు,కృష్ణ,కరుణాకర్, పాండు యాదవ్,దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## భూసేకరణ పనులకు నిధులు కేటాయించాలి
## చీటకోడూరు డ్యామ్‌లో నీరు నింపి జనగామకు తాగునీరు అందించాలి
## నీటి పారుదల సమీక్షలో మంత్రి ఉత్తమ్ కి ఎమ్మెల్యే పల్లా విజ్ఞప్తి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
దేవన్నపేట పంపు హౌస్ వద్ద దేవాదుల మూడవ దశ పనులను పరిశీలించిన అనంతరం శనివారం జరిగిన దేవాదుల సమీక్షలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గంకు ధర్మసాగర్ నుంచి గండి రామారంకు వచ్చే 4 మోటార్లు గురించి మరియు సాగునీటి విషయాల పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వివరంగా ఎమ్మెల్యే డా. పల్లా తెలియచేసి పరిష్కారంకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జనగామ నియోజకవర్గంలో ఆగిపోయిన దేవాదుల పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి. మల్లన్న సాగర్ నుంచి తపాస్ పల్లి వద్ద ఆగిపోయిన కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలి..తపాస్‌పల్లికి మల్లన్నసాగర్ నుండి గ్రావిటీ ద్వారా నీటి ని తీసుకువచ్చే పనులు 25 శాతం పూర్తయ్యాయి. ఈ పనులు మరింత వేగంగా పూర్తయితే, ధర్మసాగర్ నుండి గండి రామారం మీదుగా తపాస్‌పల్లి వెళ్ళే భారం తక్కువ అవుతుంది. ఫలితంగా ఘన్‌పూర్, పాలకుర్తి వంటి తదితర ప్రాంతాలకు కూడా నీరు ఎక్కువగా వస్తుంది.. ఈ సమస్యను పరిష్కరించేందుకు పలు దఫాలుగా విజ్ఞప్తులు చేసాను. దేవాదుల ప్రాజెక్టు కెనాల్పనులునిలిచిపోయా నిధులు కేటాయించి కొనసాగించాలని వినతి.దేవాదుల ప్రాజెక్టు లో భాగంగా బచ్చన్నపేట, చేర్యాల ప్రాంతాల్లో నిర్మాణం జరుగుతున్న కెనాల్ పనులు గత రెండేళ్లుగా నిలిచి పోయా యి.



భూసేకరణ ప్రక్రియలో భాగంగా భూమిని సేకరించి కొంతమందికి పరిహారం ఇచ్చినప్పటికీ, ఇంకా కొంతమందికి పరిహారం ఇవ్వకపోవడం వల్ల పనులు ఆగిపోయాయి. ఈ విషయాన్ని భువనగిరి సమావేశంలో తమరి దృష్టికి తీసుకవచ్చాను. కాబట్టి వెంటనే నిధులు కేటాయించి పనులు పునఃప్రారంభించాలని కోరారు.చీటకోడూరు డ్యామ్‌లో నీరు నింపి జనగామకు తాగునీరు అందించాలని విజ్ఞప్తి.ఆర్ఎస్ ఘన్‌పూర్ నుంచి అశ్వారావుపల్లి మీదుగా చీటకోడూరు వరకు 12 కిలోమీటర్ల గ్రావిటీ ద్వారా నీరు తీసుకురావడం జరుగుతోంది. ఈ నీరు చీటకోడూరు డ్యామ్‌లో నిల్వ చేసి, అక్కడి నుంచి జనగామ పట్టణానికి తాగునీరు సరఫరా చేస్తారు. కావున త్వరలోనే డ్యామ్‌లో నీరు నింపి, పట్టణానికి నిరంతర తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తరిగొప్పుల లిఫ్ట్ పనులను వెంటనే పూర్తి చేయాలనివిజ్ఞప్తి.తరిగొప్పుల,చిలుపూర్, వేలేరు మండ లాలకు సంబందించిన లిఫ్ట్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో 3లిఫ్ట్ లకు సంబంధించి రూ.104 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అందులో ఒక లిఫ్ట్ ద్వారా తరిగొప్పుల మండలంలోని 15 గ్రామాలకు నీరు అందించే పనులు జరుగుతున్నాయో లేదో మంత్రిగారు పరిశీలించా లని, ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మైంటెనెన్సు పనులను గ్రీన్ చానెల్‌లో పెట్టాలని విజ్ఞప్తి.గత సీజన్ లో మైంటెనెన్సు డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం వలన 34 రోజులు మోటార్స్ ఆపివేయడం దురదృష్టకరం.
ఇక నుంచి అయినా మైంటెనెన్సు పనులకు సంబంధించిన నిధులను గ్రీన్ ఛానెల్‌లో పెట్టాలని ఈ సందర్భంగా కోరారు.


# పాక్‌పై భారత్ మరో ఆర్థిక దాడి

## దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు

న్యూఢిల్లీ,మే3 ): దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయబద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై పోరులో ఇది ఒకటని తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్–పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది.

తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్–పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ–వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ఎ÷–లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.





# పేరెంటింగ్ కావొద్దు షేరెంటింగ్

ఇది సోషల్ మీడియా శకం.. కాదేదీ కవితకు అనర్హం అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఈ డిజిటల్ యుగం.. కాదేదీ షేరింగ్‌కు అనర్హం అన్నట్టుగా మారిపోయింది. సరదాలు, సంతోషాలు.. పండుగలు, పబ్బాలు .. జ్ఞాపకాలు, జాతరలు.. ఆక్రోశాలు, ఆవేదనలు.. అన్నిటినీ సోషల్ మీడియాలో షేర్ చేయడం సర్వ సాధారణమైపోయింది. పిల్లలను కూడాఈ ట్రెండ్ వదలటం లేదు. తమ చిన్నారుల ఎదుగుదలలోని ప్రతి మైలురాయిని తల్లిదండ్రులు సోషల్ మీడియాలో పంచుకుంటూ వింత ప్రేమను చాటుకుంటున్నారు. బుజ్జాయి బడిలో చేరింది మొదలుకొని ప్రతి విషయాన్నీ ఫేస్‌బుక్‌లో, ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ లైకుల కోసం ఆరాటపడుతున్నారు. ఈ తరహా పేరెంటింగ్‌ని సైకాలజీలో 'షేరెంటింగ్' అని పిలుస్తున్నారు.


### బుజ్జాయి

బోర్లాపడితే బొబ్బట్లు వేసి అదిరేట్టు వేడుక చేసుకుంటాం. అరిసెలు చేసి చిన్నారి తొలి అడుగులకు మడుగులొత్తుతాం. పేరెంటింగ్ కల్చర్ మరింత వింతగా మారిపోయింది. చిన్నారి అంబాడితే.. ఆ ఫొటోలను ఎఫ్‌బీ అంబారీ ఎక్కిచ్చేస్తున్నారు. పిల్లల మార్కులు, వాళ్ల అలకలు, అలవాట్లు అన్నీ శ్రుతి మించి నెట్టింట పంచుకుంటున్నారు. ఈ విపరీత ధోరణే షేరెంటింగ్! ఈ వైఖరి వల్ల పిల్లలకు ఊహ రాకముందే వారి గురించి అయినవాళ్లూ, కానివాళ్లూ అందరికీ తెలిసేలా చేస్తున్నది.

### లెక్కలు ఇలా..

2023లో నిర్వహించిన ఒక సర్వేలో 75% మంది పేరెంట్స్ పిల్లలకు సంబంధించిన అంశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని తెలిసింది. 80 శాతం మంది పేరెంట్స్ పిల్లల పేర్లు కూడా సోషల్ మీడియాలో పెట్టేస్తున్నారు. 13.9 శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడ ఉంటున్నారు, ఏ బడికి వెళ్తున్నారు తదితర వ్యక్తిగత వివరాలు షేర్ చేస్తున్నారు. ఐదు శాతం మంది పిల్లలకు సంబంధించిన అభ్యంతరకర సమాచారాన్ని కూడా సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ఇలా పిల్లలకు సంబంధించిన ప్రతి అంశం పేరెంట్స్ పోస్ట్ చేయడం వెనుక ఉన్న కారణాల్లో కొన్ని..

### ఆనందమానందమాయే..



పొత్తిళ్లలో పెరిగిన బుడుతడు నాలుగు అడుగులు వేయటం కూడా తల్లిదండ్రులకు ఒక పెద్ద ఆనం దమే. అలిగినా, అల్లరి చేసినా మురిపె మే. చదువులో ముం దంజలో ఉన్నా, ఆట ల్లో గెలుపొందినా వారి కి గర్వ కారణమే. ఈ చిన్ని, చిన్ని ఆనందాల ను నలుగురితో పంచుకోవ డానికి పిల్లల గురించి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

### జ్ఞాపకాల దొంతర

మొదటిసారి అమ్మా అని పిలిచిన సందర్భం, తొలి పుట్టినరోజు వేడుక, బడికి వెళ్లిన తొలిరోజు, అలిగి అందంగా బుంగమూతి పెట్టుకున్న వైనం.. ఇలా పిల్లలకు సంబంధించిన ప్రతి జ్ఞాపకాన్ని పదిలం చేసుకోవాలని, ఒక ఆల్బమ్‌లా ఉంచుకోవాలని తల్లిదండ్రుల ఆరాటం. పదికాలాలపాటు పదిలంగా దాచుకో వాలని భావించిన సంగతులను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు.

### డేంజర్ బెల్స్..

పిల్లలతో తమ అనుబంధాన్ని, ఆనందాలను సోషల్ మీడియాలో పంచుకుంటూ ఆనందపడే పేరెంట్స్ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే ఈ ధోరణి పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని. అవి ఇవే..

### ఆత్మగౌరవంపై దెబ్బ


ఆ మధ్య తండ్రి, కూతురు వీడియోపై ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ అతని బృందం చేసిన అసభ్యకరమైన కామెంట్స్ వైరల్ అవ్వడం తెలిసిందే. దానిమీద తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడం, అతని అరెస్టు వరకు దారి తీ యడం చూశాం. ఇది నాణేనికి ఒక వైపు, మరో వైపు ఏంటంటే ఆ చిన్నారి ఊహ తెలిసిన తర్వాత ఇలాంటి కామెంట్స్ గురించి తెలిస్తే తన ఆత్మగౌరవం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ ఘటనే కాదు, పిల్లలకు సంబంధించిన పోస్టులకు వచ్చే నెగెటివ్ కా మెంట్స్ వారి కంటపడితే వారి మానసిక, భావోద్వేగ సంక్షేమంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

### డిజిటల్ కిడ్నాపింగ్

సోషల్ మీడియాలోని పిల్లల ఫొటోలను కొంత మంది దుర్వినియోగం చేసే అవకా శం ఉం టుంది. మన పిల్లల ఫొటోలను త మ బిడ్డల విగా పోస్ట్ చేసి, ఆరోగ్యం బాగోలేదని ఆర్థికసా యం అర్థించవ చ్చు కూడా! అంతేకాదు చైల్డ్ పోర్న్ వైబ్‌సైట్లలో మన పిల్లల ఫొటోలు పెట్టే ఫ్రాడ్‌స్టర్లూ ఉన్నారు. డీప్ ఫేక్‌తో మార్ఫింగ్ చేసి వికృత చర్యలకు పాల్పడే ప్రమాదం ఉంది.

### ఆన్‌లైన్ వేధింపులు..

మనం పోస్ట్ చేసిన పిల్లల ఫొటో లను నెగెటివ్ మైండ్‌సెట్ వ్యక్తులు ట్రోల్ చేసే అవ కాశం ఉంటుంది. ఆ మధ్య సీబీఎస్‌ఈ పదో తరగతిలో ఫస్ట్‌ర్యాంకు వచ్చిన విద్యార్థిని అవాంఛిత రోమాలపై ట్రోలింగ్ తెలిసిన విషయమే. వారి శరీరాకృతి గురించి అసభ్యకర కామెంట్ చేయడం ద్వారా పిల్లల ఆత్మగౌరవం దెబ్బతినొచ్చు.



## ఏం చేయాలి?

సోషల్ మీడియా పోస్టులతో పిల్లలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా ఉండాలంటే పేరెంట్స్ కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పిల్లలకు సంబంధించిన అంశాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు అది అందరితో షేర్ చేసుకునే అంశమేనా అని పరిశీలించాలి. పోస్ట్ చేసే ముందు పిల్లలకు ఒక మాట చెప్పడం మంచిది. పిల్లల వ్యక్తిగత వివరాలు తెలియకుండా జాగ్రత్తపడటం చాలా అవసరం. పిల్లల ఫొటోలు యథాతథంగా కాకుండా గోరింటాకు పెట్టుకున్న వారి చిట్టి చేతుల్ని, పట్టీలు పెట్టుకున్న పాదాలను పోస్ట్ చేయవచ్చు. ముఖం కనిపించకుండా స్టిక్కర్స్ వాడొచ్చు. కొంచెం భిన్నంగా, క్రియేటివ్‌గా పోస్ట్ చేస్తే మంచిది. ఫేస్‌బుక్ ఫ్రెండ్స్, ఇన్‌స్టా ఫాలోవర్స్‌కు పిల్లల ఫొటోలపై కామెంట్స్ చేసే విషయంలో పరిమితులు విధించండి. నాసిరకం కామెంట్లు పెట్టినవారిని బ్లాక్ చేయండి. మన పిల్లల కన్నా ఫేస్‌బుక్ ఏమీ ఎక్కువ కాదు కదా! సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకపో వడం మంచిది. తల్లిదండ్రులుగా మనం ప్రేమతో చేసే పని, ఆనందంగా పంచుకునే సంతోషాలు పిల్లలకు చేదు జ్ఞాప కాలుగా మిగలకుండా చూసుకోవడం పేరెంట్స్‌గా మన బాధ్యత అని మర్చిపోవద్దు.

## విశాఖ జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

### హంతకుడు ప్రస్నకుమార్ మిశ్రా అరెస్ట్
### డబ్బుకోసమే హత్యచేసినట్లు సిపి వెల్లడి

విశాఖపట్టణం,మే3(సాక్ష్యం): విశాఖలో కలకలం రేపిన దువ్వాడ జంట హత్యల కేసును పోలీసులు ఛేదించారు.. దువ్వాడ పీఎస్ పరిధిలో జరిగిన వృద్ధ దంపతుల డబుల్ మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అప్పు తీర్చాలని అడిగినందుకు యోగేంద్ర బాబు, లక్ష్మీల హత్య చేసినట్లు విచారణలో తేల్చారు ఆర్థిక లావాదేవీలతో పాటు- వివాహేతర సంబంధం కూడా కారణమని గుర్తించారు.. నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రా.. హత్యకుగురైన లక్ష్మీతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి విస్తు పోయే నిజాలు వెల్లడించారు.. ఈ కేసులో అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు పాల్పడ్డ వ్యక్తి నిందితుడిగా గుర్తించాం అన్నారు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణమని తేల్చిన పోలీసులు... నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రాకు యోగి బాబు దంపతులతో కొన్ని ఏళ్లుగా పరిచయం.. మిశ్రా భార్యకు లక్ష్మీతో స్నేహం ఉండేది.. అయితే, కోవిడ్ సమయంలో మిశ్రా భార్య మృతి చెందడంతో.. అనంతరం లక్ష్మీతో సన్నిహితంగా మెలిగాడు మిశ్రా.. నిందితుడు ఒడిశా రాష్ట్రం పూరీకి చెందినవాడిగా గుర్తించారు.. 2012లో దుబాయిలో ఓ జ్యువెలరీ షాప్ లో పని చేస్తూ దొంగతనం చేస్తూ పట్టుబడ్డ మిశ్రా.. 5 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి.. ఇండియాకు తిరిగి వచ్చాడు.. అయితే, అప్పులు పెరిగిపోవడంతో.. ఐదు లక్షల రూపాయల అప్పు తీర్చటానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు నిందితుడు.. లక్ష్మి మృతదేహం నుండి 4.5 తులాల బంగార ఆభరణాలు, స్కూటీ- దొంగలించాడు.. దొంగలించిన సొత్తును పూరీలో అమ్మి సొమ్ము చేసుకున్నాడని.. నిందితుడు వద్ద నుండి నాలుగు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని.. ఈ కేసు ఛేదించటానికి 10 బృందాలు నియమించినట్టు విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు..

## వివాహేతర సంబంధంతో హత్య

### దాకమర్రి వివాహిత హత్య కేసు ఛేదించిన పోలీసులు

విశాఖపట్టణం,మే3(సాక్ష్యం): భీమిలి మండలం దాకమర్రి వివాహిత హత్య కేసును కూడా పోలీసులు ఛేదించారు.. హత్య చేసిన క్రాంతి కుమార్ ను అరెస్టు చేశారు.. మొత్తం 6 బృందాలుగా ఏర్పడి కేసును కొలిక్కి తీసుకొచ్చారు.. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మృతురాలు వెంకటలక్ష్మి కి క్రాంతి కూమార్ కు వివాహేతర సంబంధం ఉన్నట్టు తేలిందన్నారు.. క్రాంతి కూమర్ కు అప్పటికే ఇద్దరు భార్యలు ఉన్నారు.. క్రాంతి కూమార్ రెండో భార్యతో మృతురాలి ఇంటి పక్కన ఉండే వాడు.. కాంత్రికూమార్ కు మృతురాలికి మధ్య స్నేహం కుదిరింది... క్రాంతి కూమార్ మృతురాలు వెంకటలక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడడంతో రెండో భార్యతో వెంకటలక్ష్మికి గొడవలు జరిగాయి.. ఈ నేపథ్యంలో రెండో భార్యను వేరే బ్లాక్ కు మార్చాడు.. అయినా వెంకటలక్ష్మి తో వివాహేతర సంబంధం కొనసాగించాడు .. ఈ విషయంలో మొదటి భార్య రెండో భార్యతో తరచు గొడవలు జరిగాయి.. మరో వైపు వెంకటలక్ష్మి తనతోనే ఎక్కువ సేపు గడపలని.. తనతోనే ఉండాలని ఒత్తిడి తీసుకొచ్చింది.. దీనితో ఎలాగైన వెంకటలక్ష్మిని వదిలించుకోవాలని చంపాలని నిర్ణయం తీసుకున్నాడు.. వెంకటలక్ష్మిని బయటకు వెళ్లదామని తీసుకెళ్లాడు.. ఐస్ క్రీమ్ తిని బండిలో పెట్రోల్ కొట్టించాడు.. తర్వాత బాటిల్లో పెట్రోల్ తీసుకున్నాడు.. తనను చంపేందుకు పెట్రోల్ కొట్టించి తన చేతికే ఇచ్చాడు .. ఇంటి వద్ద పెట్రోల్ దొంగలు ఉన్నారని అందుకే బాటిల్లో పెట్రోల్ కొట్టించానని చెప్పాడు.. ఇక, శారీరకంగా కలుద్దామని దాకమర్రి లేవుట్ కి తీసుకెళ్లి కత్తితో గొంతు కోశాడు.. తర్వాత ఆమె ఒంటిపై ఉన్న నగలు తీసుకున్నాడు.. తర్వాత పెట్రోల్ పోసి తగలు పెట్టాడని సిపి వెల్లడించారు.

## భీమవరంలో మతిస్థిమితవ లేని వ్యక్తి హల్‌చల్

### కత్తితో పీకకోసుకుని బలవన్మరణం

భీమవరం,మే3(సాక్ష్యం): భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూస్తి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. శనివారం ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మత్తిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు- కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే ఆ వ్యక్తి తొలుత యనమదర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్లిప్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

నెల్లూరు,మే3(సాక్ష్యం): పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎ

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

### ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు
### ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం

అమరావతి,మే3(సాక్ష్యం): ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా



ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు.
ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

## అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

### రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు
### ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు
### మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,మే3(సాక్ష్యం): ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్షియాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని



సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

## తొలిసారి వచ్చినప్పుడు మట్టి, నీరు

### మలిసారి చాక్లెట్ ఇచ్చి చేతులు దులుపుకున్న మోడీ
### ప్రధాని పర్యటనపై మాజీమంత్రి కారుమూరి ఎద్దేవా

భీమవరం,మే3(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సెటైర్లు వేశారు.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాని మోడీ అమరావతికి వచ్చారని గుర్తుచేశారు.. అయితే తొలుత అమరావతి శంకుస్థాపనకు తొలిసారి వచ్చినప్పుడు నీరు - మట్టి తీసుకొచ్చారు.. ఈసారి ఏదో ఇస్తారని ఆశించాం.. కానీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కి చాక్లెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇక, సివిల్ స్లపై మినిస్టర్ నాదెండ్ల మనోహర్.. రైతు దగ్గర నుంచి ప్రతి ధాన్యం గింజ కూడా కొనాలని డిమాండ్ చేశారు కారుమూరి.. అలా కొనని పక్షంలో రైతులు వెంట ఉండి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. రైతులకు చిరిగిపోయిన సంచులు ఇచ్చి ఏం చేద్దాం అనుకుంటున్నారో చెప్పండి.. చిరిగిపోయిన సంచలిచ్చి రైతులకు ఏమి చేస్తారు అని మండిపడ్డారు మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరావు.. కాగా, అమరావతిలో ఏర్పాటు- చేసిన సభలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటు-చేసుకున్న విషయం విదితమే.. సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా.. ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలవడంతో.. పవన్ హడావిడిగా ఆయన దగ్గరికి వెళ్లారు.. తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను తీసి పవన్ కల్యాణ్‌కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు పూసాయి.. చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి నవ్వేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విషయం విదితమే..

## పలు ఆస్పత్రులకు సూపరింటెండ్‌ల నియామకం

అమరావతి,మే3(సాక్ష్యం): రాష్ట్రంలోని పలు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వుల జారీ చేసింది. మొత్తం ఐదు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ నియమితులయ్యారు. ఒంగోలు జీజీహెచ్, శ్రీకాకుళం జీజీహెచ్, విజయవాడ జీజీహెచ్, తిరుపతి జీజీహెచ్, మచిలీపట్నం జీజీహెచ్‌లకు కొత్తగా సూపరింటెండెంట్‌ల నియామకం జరిగింది. అలాగే విశాఖ ఏఎంసీ, నెల్లూరు ఏసీఏస్ఆర్ కాలేజ్, కాకానాడ జీఎంసీ, నంద్యాల జీఎంసీ, కడప గవర్నమెంట్ కాలేజ్, స్విమ్స్ మెడికల్ కాలేజ్‌కు ప్రిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## రేషన్‌కార్డుదారులకు శుభవార్త

### కెవైసీ గడవు జూన్ 30 వరకు పొడిగింపు

అమరావతి,మే3(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు.
చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## యువతి హంతకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

### న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళనతో ఉద్రిక్తత

విజయవాడ,మే3(సాక్ష్యం): ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఉద్రిక్తత నెలకొంది.. ఇటీవల ఏ కొండూరు గ్రామానికి చెందిన వెంపాటి మధుమిత (22) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని ప్రాణాలు వదిలారు.. మృతురాలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ ఉండేది.. మృతురాలు మధుమిత అమ్మమ్మ గారి ఊరు తెల్లదేవరపల్లి గ్రామం కాగా.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన బోల్లిపోగు ప్రతాప్ అనే వ్యక్తి తమ కూతురిని తీసుకెళ్లి చంపి ఉరి వేసినాడని ఆమె తల్లిదండ్రులు వెంపాటి పాపారావు, లావణ్య ఆరోపిస్తున్నారు దీంతో, ప్రతాప్‌ని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..అయితే, ప్రతాప్‌పై సరైన సెక్షన్స్ నమోదు చేయకుండా కేసు పెట్టారని.. ప్రతాప్ పై మర్డర్ కేసు నమోదు చేయాలంటూ తిరువూరు ప్రధాన రహదారిలో ఆందోళనకు దిగారు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు.. మధుమితకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు.. దీంతో.. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.. న్యాయం చేసేవరకు కదిలేదు లేదని పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు మధుమిత కుటుంబ సభ్యులు, బంధువులు.. అయితే, రోడ్డుపై బైఠాయించిన వారిని లాగేయడంతో ఇరువురి మధ్య తోపులాట, వాగ్వాదంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది..
ఇక, మధుమిత కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్ కి తరలించారు పోలీసులు.. మరోవైపు.. చనిపోవడానికి మధుమిత సెల్ఫీ వీడియో తీసుకోవడం.. అది బయటకు వచ్చింది.. నన్ను మా నాన్న చాలా బాగా చూసుకున్నాడు.. నా వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు అంటూ.. సెల్ఫీ వీడియోలో పేర్కొంది.

## బుగ్గమఠం భూముల సర్వే

తిరుపతి,మే3(సాక్ష్యం): తిరుపతిలో బుగ్గమఠం భూముల సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వేయర్ చిట్టిబాబు, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. 16వ ఆర్థిక సంఘం పర్యటన దృష్ట్యా గత నెలలో సర్వే వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆక్రమిత బుగ్గమఠం భూముల సర్వే కోసం గత నెల 11న దేవాదాయ శాఖ నోటీసులు ఇచ్చింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డితోపాటు- మరో నలుగురికి నోటీసులు ఇచ్చారు.సర్వే నంబర్లలో 3.88 ఎకరాలు ఆక్రమించినట్లు నోటీసులు అందించారు. అయితే.. ఆ భూములతో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. తన సోదరుడు ద్వారకానాథరెడ్డి కొనుగోలు చేశారని చెప్పారు.

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

### రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు
### ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

అమరావతి,మే3(సాక్ష్యం): రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు- కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరఫున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.



# కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు





**కోదాడ మే 3 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. విప్రో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ ఎంపికలో 23 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సాయిబాబు, గోకులనాథ్ మరియు విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఏజాజ్ మరియు అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది.

# ఘనంగా కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు





**కోదాడ మే 3 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో కాంగ్రెస్ పార్టీ మోతే మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోతే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని తెలిపారు. కోట్ల రూపాయలతో నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకులకు సాముహిక స్థానం కల్పిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్, బచ్చు అశోక్, జనార్దన్ రెడ్డి, పెంద్రాతీ కృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ షేక్ రహీం, మైనార్టీ డివిజన్ అధ్యక్షులు బాజాన్, రవి, నరేష్,

### జనగామ అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ
# నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ పట్టణంలోగిర్నిగడ్డ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టపనకు మరియు శ్రీ శ్రీ విజయ దుర్గమ్మ పెద్దమ్మ పండుగ మహోత్సవానికి విచేసి అమ్మవారులను దర్శించుకొని గిర్నిగడ ప్రాంత ప్రజలకు మరియు పండుగలకు వస్తున ప్రజలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆఅమ్మవారుల కృపతో జనగామ పట్టణప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషలతో భోగ భాగ్యాలతో ఉండాలని అమ్మవారిని జనగామ పట్టణ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# హన్మకొండ క్రైం డీసీపీని సన్మానించిన టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ ని టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ కు టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు పూలబొకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైం డీసిపి జనార్ధన్ టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావును శాలువాతో సత్కరించారు. సమాజంలో పెరుగుతున్న నేరచరితను నిర్మూలించడానికి జర్నలిస్ట్ లు పోలీసులకు సహకరించాలని ఈసందర్భంగా డీసీపీ సూచించారు. ఈకార్యక్రమంలో టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర వైస్ ప్రెసెడెంట్ గజ్జెల జీవన్ కుమార్ ,టీవైజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బి.మల్లేష్ , ఎం.రాజేష్ , టీవైజేఎఫ్ రాష్ట్ర కార్యాలయ ఇంఛార్జీ నర్సింహారావు పాల్గొన్నారు.



# బంగారు మైసమ్మ తల్లి జాతర ఖరారు





**కోదాడ మే 3 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని పాత గోల్ తండా గ్రామ సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి జాతర ఈనెల 31 జూన్ 1,2వ తారీకు ఖరారు చేసినట్లు కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగేయి ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయాన్ని జాతర సమయంలో విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో... బానోతు రవిచంద్ర, బానోతు నాగ, సైదులు, సేవ్య, వస్త్రం, హనుమ, వేణు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు...

# బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, పార్శి, జైన, దళిత, గిరిజన, ఆదివాసి బహుజన ప్రజలారా ఇప్పటికైనా మేలుకోండి

– నూర్ భాషా/ దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం

ఆల్ ఇండియా ముస్లిం ఎస్సీ రిజర్వేషన్ ఫోరం జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్



**సాక్ష్యం (హైదరాబాద్ ప్రతినిధి మే 3)** బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం క్రైస్తవ బౌద్ధ పార్సి, జైన గిరిజన ఆదివాసి, ప్రజలారా నిద్రనుండి లేవండి, పరివర్తన చెందండి. ఇది మూడు వర్ణాల వ్యవస్త వల్ల జరుగుతున్న వివక్ష అని గ్రహించండి. ఓట్లు అడిగేటప్పుడు హిందువులు అందరూ ఒకటే అని ప్రచారం చేస్తూ అధికారం లోకి వచ్చిన తరువాత బిజెపి, ఆర్ ఎస్ ఎస్, భజరంగ్ దళ్, హిందువిశ్వపరిషత్ మత ఛాందసులు మానవత, మానవత్వాన్ని మరిచి దళితులపై చేస్తున్న ఈ దుర్మార్గపు దాడులను అందరూ ఖండించండి. దాడులకు పాల్పడిన ఈ గుండాగాళ్లపై క్రిమినల్ కేసులు పెట్టండి. కఠినమైన శిక్షలు పడేవిధంగా న్యాయస్థానాలను ఆశ్రయించండి. ఓట్లు అనే ఆయుధంతో వీరికి బుద్ధి చెప్పండి. మార్పు తీసుకు రాండి. బహుజనులారా హిందువులు అంటే కేవలం 3 వర్ణాలవారే అని గ్రహించండి. పరివర్తన చెందండి. మిగిలిన వారు పేరుకే హిందువులు అని గ్రహించండి. అందరి శ్రేయోభిలాషి షేక్ సత్తార్ సాహెబ్, జాతీయ అధ్యక్షులు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సి రిజర్వేషన్ ఫోరం, హైదరాబాద్. ప్రభుత్వం ఈ గుండాలను అరెస్టు చేసి కోర్టుకు తరలించి కటినంగా శిక్షించండి.

# పేద కుటుంబాలకు ఆర్థిక సాయం



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:** ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ఈ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సి ఏ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 18 వార్డు రంగాచారి నగర్ లో ఇంతియాజ్ బీ మనుమరాలు, తల్లిని కోల్పోయి ఆర్థికంగా ధీన స్థితిలో ఉన్న అమ్మాయి పెళ్ళికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ,చార్టెడ్ అకౌంటెంట్ ఈరావత్రి రాజశేఖర్ ఫౌండేషన్ తరపున 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ,అలాగే 29 వార్డు కమలానెహ్రూ కాలనీలో తల్లితండ్రులను కోల్పోయి తాను కష్టపడి పనిచేస్తూ తన చెల్లెల్ని సాధుకుంటూ రెక్కాడితే గాని డొక్కాడని ని రు పేద షేక్ రాయిస్కు ఫౌండేషన్ తరపున 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ,ఈ కార్యక్రమం ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్ ,సడక్ ప్రమోద్ ,రాంప్రసాద్ ,కొండి రామచందర్ ,ఈరావత్రి సురేందర్ , శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

### పేదింటిఆడపడుచు వివాహానికి
# పుస్తె మెట్టెలు అందజేయించిన ఆపద్బాంధవుడు !

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేటమండల కేంద్రంలోని పాంబండ గ్రామానికి చెందిన శ్రీ పెద్దగోళ్ళ మల్లేష్ పెద్దగోళ్ల శేకమ్మ కూతురు అఖిల వివాహానికి శివంపేట ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు అందజేయించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప్ప సర్పంచ్ చింతకడి భూమయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్, మరియు రైతు సంగాల అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్, తాటికొండ రాజశేఖర్ గౌడ్,గుమ్ముల భాస్కర్, తాటికొండ రమేష్ గౌడ్, దుబ్బ రాజు, తాటికొండ వెంకటేష్ గౌడ్,చాకలి మల్లయ్య, పెద్దోళ్ళ శివులు, కాలకంటి యాదగిరి,నగనోళ్ళ ఆంజనేయులు, మనుక క్రిష్ణ,వడ్ల భాస్కర్, ఎండిబాభూ మియా, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మండల పాత్రికేయులకు ప్రపంచ పత్రిక
# స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి !

– పబ్బ మహేష్ గుప్తా.!

**సాక్ష్యం న్యూస్ , శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ పత్రిక విలేకరులకు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక, రాజకీయ సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోరుకునే పత్రిక విలేకరులకు అందరికీ పేరుపేరునా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు.



### 5000 రూపాయలు ఆర్థిక సాయం
# అందించిన ఆర్టిఏ నెంబర్ చిలువేరు అబిగౌడ్



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** సీఎం శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో భువనగిరి పార్లమెంట్ సభ్యులుచామల కిరణ్ కుమార్ రెడ్డిఆదేశాలమేరకు



శనివారం రోజున జనగామలోని కుర్మవాడకు చెందిన పర్శ సాయికి 5000 ఆర్థిక సహాయం అందించిన జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి పై వివరాలు తెలుసుకుని... ప్రభుత్వం వైపు నుండి చేయగలిగిన సహాయ సహకారాలను అందించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు సీఎం రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. వారికి తప్పకుండా ప్రభుత్వం తరపున మరియు పార్టీ తరపున తగిన సహాయ సహకార్యలు అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్ గారు, వార్డ్ అధ్యక్షులు బొరెల్లి సిద్ధులు, బి.సి సెల్ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.


### జనగణన,
# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



**నర్సంపేట మే 3( సాక్ష్యం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చాలా గొప్పదని బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపం చంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సాపూర్ యువత





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామనికి చెందిన యువకులు శనివారం రోజున డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన యువకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుమాళ్ల సమ్మయ్య... మండల. బీసీ సెల్. ఉపాధ్యక్షులు. శెట్టి సదయ్య. ఎర్ర%శీ% మహేష్. తరాల సమ్మయ్య. యుత్ అధ్యక్షులు. మ్యడల వెంకటేష్. యుట్ ఉపా. అధ్యక్షులు. వెంకటేష్. సోషల్ మీడియా. ఎర్రవెల్లి కృష్ణ... ఇరుమల్ల వేణు. ఆలేటి జంపి. పల్లె సంజయ్. అల్లిబిల్లి నితిన్. గుంటి మనోజ్. ఎనుగుల మోహన్. అల్లిబిల్లి గోవర్ధన్. తదితరులు పాల్గొన్నారు.

## జనగామ పట్టణంలో పలువురిని పరామర్శించిన
### తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య





**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లానెల్లుట్ల గ్రామంలో సీనియర్ ఉద్యమ నాయకులు వంగ సతీష్ ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో వారిని శనివారం రోజున పరామర్శించడం జరిగింది. అదేవిధంగా నెల్లుట్ల గ్రామ యువజన నాయకులు ఏం డి రియాజ్ చేయి ఫ్రాక్చర్ కావడంతో వారిని పరామర్శించడం జరిగింది. చీటూరి ఎల్లయ్యయాక్సిడెంట్‌తో కాలు విరగడంతో బాధపడుతున్నాడని తెలుసుకొని వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ చౌదరపల్లి శేఖర్ మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి సీనియర్ నాయకులు జనుతల సుధీర్ రెడ్డి దిశా కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య నల్ల మైసయ్య మారబోయిన కొమరయ్య లింగమూర్తి రాగుల మల్లికార్జున్ జగ్గం అశోక్ డికొండ నరేష్ నల్ల సుధీర్ చిటూర్ అమృత్ దామర లక్ష్మణ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా
### నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా కడియం







**కావ్య జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో శనివారం రోజున వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఇస్లామియా కాలేజ్ (గ్రౌండ్స్) నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో పాల్గొని హిందుస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్య పిలుపునిచ్చారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**వరంగల్ మే3 (సాక్ష్యం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన కీర్తిశేషులు పాక సదానందం – సుధ దంపతుల కుమారుడు " పాక సూర్య వంశీ " పుట్టినరోజు " పాక సూర్య వంశీ – సింధు దంపతుల " సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 397వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాక సుధ, పాక సూర్య వంశీ – సింధు, స్పందన, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవ ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో
## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బొల్లారం, మే 3 : (సాక్ష్యం న్యూస్)** గంగపుత్ర సంఘం, బొల్లారం ఆధ్వర్యంలో జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మానవ సేవే మాధవ సేవ అని, అన్ని కులాలు అన్ని మతాల కన్నా మానవత్వమే గొప్పదని, పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన గంగపుత్ర సంఘం ప్రతినిధులను, పరీక్షలు నిర్వహించిన హాస్పిటల్స్ ప్రతినిధులను ఆయన అభినందించారు. చిత వైద్య శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ డాక్టర్ లు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులను అందజేశారు. సాయి జ్యోతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు జయప్రకాష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, జీ.శోభారాణి, నర్సింగ్ రావు, భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, గంగపుత్ర సంఘం బొల్లారం అధ్యక్షుడు పూస యోగేశ్వర్, సలహాదారుడు నరహరి, ఉపాధ్యక్షుడు పి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పి.ఎన్.జైరాజ్, సురేష్, పూర్ణచందర్, ఉమా మహేశ్వరి, విజయలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అరుణతార అరుణోదయ రామారావు

### – మే 5 అరుణోదయ రామారావు 6 వ వర్ధంతి – జెజెసి పి బాబూరావు రీసెర్చ్ స్కాలర్




**రామారెడ్డి మే3 (సాక్ష్యం న్యూస్ ) :** తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో చెదిరిపోని చిరస్మరణీయమైన తనదైన ముద్ర వేసిన ప్రజా గాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు అరుణోదయ రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా ఆలూరు మండలం ములగవల్లి గ్రామంలోని దళిత కుటుంబంలో 1955 జూలై 1 నాడు జన్మించారు. ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బి.ఏ డిగ్రీని అభ్యసించారు. చిన్ననాటి నుండే సాంస్కృతిక కళలపై ప్రత్యేక ఆసక్తి ఉన్న రామారావు తండ్రితో కలసి పౌరాణిక నాటకాలు ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందేవారు. ఈ క్రమంలోనే అదే ప్రాంతానికి చెందిన కమ్యూనిస్ట్ యోధుడు, సి.పి.ఐ (ఎం-ఎల్) నాయకుడు చంద్ర పుల్లారెడ్డితో రామారావుకి ఏర్పడిన పరిచయం క్రమంగా ఆయన సాంస్కృతికోద్యమ జీవితానికి గొప్ప మలుపు తిప్పింది అని చెప్పవచ్చు. అరుణోదయ రామారావు అనంతపురంలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో కళాశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా పాడిన పాటకి ఏకంగా సుప్రసిద్ధ గాయకుడు ఘంటసాల మంత్రముగ్ధుడు అయ్యారు. 'ఆ పాటని పాడినది ఎవరో' అని ఆయన తెలుసుకుని స్వయంగా రామారావును తన దగ్గరకి పిలిపించుకున్నారు. కె.వి.రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'మర్యాద రామన్న' సినిమాలో 'చెబితే చాలా ఉంది' అనే పాటను ఆయన రామారావు చేత పాడించి రికార్డు చేయించారు. కాని ఆ సినిమాలో రామారావుతో రికార్డు చేయించిన పాటను కాకుండా ప్రత్యేకంగా ఎస్.పి. బాలసుబ్రమణ్యంతో పాడించిన పాటను పొందుపరిచారు. ఏది ఏమైననూ వారు ఈ రకంగా వ్యవహరించడం ఏమాత్రం సహేతుకం కాదు అని చాలా స్పష్టంగా చెప్పవచ్చు. 'మనం పాడాల్సింది సినిమా పాటలు కాదు. పీడిత విముక్త జనం పాటలు పాడాలి' అని సి.పి.ఐ (ఎం-ఎల్) నాయకుడు చంద్ర పుల్లారెడ్డి ఈ సందర్భంలోనే రామారావుని క్రమంగా విప్లవ ఉద్యమం వైపు పురోగమింపజేశారు. కాలక్రమంలో అరుణోదయ రామారావుని వెతుక్కుంటూ ఎన్నో కమర్షియల్ సినిమాలకు అవకాశాలు వచ్చిననూ నమ్మిన కమ్యూనిస్ట్ సిద్ధాంతం కోసం ఆయన ఆ సినిమాలకు పాటలను పాడడాన్ని సున్నితంగా తిరస్కరించారు. 'ఆదర్శాలు – విలువలకు ఆయన అత్యధిక ప్రాధాన్యతని ఇచ్చారు' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. అంతిమంగా 'ఆయన ప్రజా పాటల వైపే మొగ్గు చూపారు'. ఒక దశలో ఆయన 'ప్రజా పాటలు నాకు ప్రాణం' అని పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. 'అరుణోదయ రామారావు తాను తీసుకున్న గట్టి నిర్ణయానికి కట్టుబడి ఆ దిశగా ముందుకు సాగి అంతే నిబద్ధతతో ఆచరించిన విధానం ఎందరికో స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా గొప్ప ఆదర్శంగాను నిలిచింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. అరుణోదయ రామారావు 1973 లో 'పల్లెటూరి కూలి రైతా...నీ పిల్లా జల్లా చల్లగా ఉన్నారా?' అనే పాటను మొదటి సారిగా పాడాడు. 1974 లో విరసం మహాసభల సందర్భంగా కానూరి కానూరి వేంకటేశ్వరరావుతో రామారావుకు పరిచయం ఏర్పడడంతో ఆయనకు 'సాంస్కృతికోద్యమ దారిదీపం' లభించింది అని చెప్పవచ్చు. కానూరి వేంకటేశ్వరరావు శిష్యరికంలో ఆయన సాంస్కృతిక రంగంలో ఒదిగి ఎదిగారు. క్రమంగా అరుణోదయ రామారావు అఖిల భారత సాంస్కృతిక కళాకారుల సంఘం కన్వీనర్‌గాను మరియు కానూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటైన అరుణోదయ సాస్కృతిక సమాఖ్యకు కార్యదర్శిగాను సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఎమర్జెన్సీ సమయంలో 1977 లో అరుణోదయ రామారావు అజ్ఞాత జీవితాన్ని గడిపారు. ఎమర్జెన్సీ సమయంలో ఎన్‌కౌంటర్ కాబడ్డ రామనరసయ్య స్మారకంగా 'అన్నా అమరుడురా%ౌ%మన రామనర్సయ్య', 'అడవి ఏడ్చింది పెద్దన్న ఏదని'వంటి పాటలను ఆయన పాడి ప్రజల్ని చైతన్య పరిచారు. ఆయన రాసిన 'జోహారులు...హోహారులు' పాటను శ్రీరాములయ్య సినిమాలో ప్రదర్శించారు. అలాగే వీరగాథలు, విప్లవ వీర చరితలు, శ్రీకాకుళ గిరిజన పోరాట పాటలు మరియు గోదావరి లోయ పాటలు మొదలైన ఉద్యమ పాటలను ఆయన ఊరు – వాడలు తిరిగి పాడారు. ఆ రకంగా అరుణోదయ రామారావు తన పాటలతో ప్రజల్ని ఉద్రూతలూగించారు. ఒక దశలో అరుణోదయ రామారావు పాటలకు వస్తున్న ఆదరణ చూసిన ప్రభుత్వం 'కనిపిస్తే కాల్చివేయండి' అంటూ ఉత్తర్వులు జారీ చేయడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. తెలంగాణ మలిదశ పోరాటంలోనూ ఆయన తనదైన శైలితో ప్రజా పాటలలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున చైతన్యపరిచాడు. ప్రతి పాటకు సొంతంగా ట్యూన్ కట్టి శ్రామిక జనావళి సమస్యల విముక్తి కోసం అరుణోదయ రామారావు చేసిన సాంస్కృతిక సేవ అనన్యసామాన్యం. ఆయన ఆదర్శ కమ్యూనిస్ట్ గాను, ఆదర్శ కళాకారుడు గాను నిబద్ధతతో సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు ఉద్యమించారు. అరుణోదయ రామారావు 2019 మే 5 నాడు మరణించిననూ ప్రజా పాట కొనసాగుతున్నంత కాలం ఆయన పీడిత జనావళి గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటారు. అంతిమంగా 'ఆయన తరతరాలుగా, యుగయుగాలుగా సాంస్కృతిక రంగంలో సరికొత్త ప్రజా గాయకుడు గాను అరుణతారలా సజీవంగా వెలుగొందుతూనే ఉంటారు.

## నా జీవితకాలపు
## చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల

– ఆర్ ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులకు సమీక్ష
– ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ




**కామారెడ్డి (సాక్ష్యం న్యూస్) మే 3.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.నాజీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తా.కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తాను.కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్త. 23 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు. చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరం గా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నింది దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ గా మార్చింది దీని ద్వారా పేద రైతుల 3.5 పి ఎం సి నీటి పరిధి తో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుంది.10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 కోట్లు కూడా మంజూరు చేయలేదు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నము దీని ద్వారా 2.8 టిఎంసి సాగునీరు అందుతుంది.పాత డిజైన్ ప్రకారం రైతులు కూడా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ప్రాణహిత చేవెళ్ల ,(కాళేశ్వరం) పనులు భూ సేకరణ మరియు ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు 80% వరకు నష్టపరిహారం అందించడం జరిగింది మొత్తం కేటాయించిన 23 కోట్ల 15 లక్షల తో 100% నష్టపరిహారం అందించి పదిహేను రోజుల్లోపు పనులు ప్రారంభిస్తాము.దీంతో కామారెడ్డి నియోజకవర్గానికి 80 వేల ఎకరాలు బాన్సువాడకు పదివేల ఎకరాలు ఎల్లారెడ్డి కి 30 వేల ఎకరాలు మెదక్ జిల్లా రామాయంపేటకు 12 ఎకరాలు సాగునీటిని అందిస్తాం.కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తాను.అలాగే గోదావరి జలాలు పూర్తిస్థాయిలో పైప్ లైన్లు మరమ్మతు చేసి కొత్త పైప్లైన్ వేసి 20 సంవత్సరాల వరకు తాగునీటి కొరత రాకుండా చూస్తా.వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.గ్రామాల్లో మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడంతో.గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి.విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయి.మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ...! అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి. మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుంది అన్నారు.ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు.ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎం ఎల్ డి. బుర్ర మత్తడి నుండి 1 ఎం.ఎల్.డి. పెద్ద చెరువు నుండి 2.5 నీరు వస్తున్నాయి.రెండవ లైన్ పూర్తి అవుతాయి ఎలాంటి నీటి సమస్యలు ఉండవు అన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## రోగ నిరోధక వ్యవస్థ బలోపేతానికి టీకాలు



**కామారెడ్డి (సాక్ష్యం న్యూస్) ఏప్రిల్ 3** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను శనివారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.వి.రావు సందర్శించారు. టీకాల ప్రక్రియ నమోదు రిజిస్టర్లను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోగ నిరోధక వ్యవస్థ బలోపేతానికి టీకాలు ఎంతో ఉపయోగపడతాయని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎటువంటి వ్యాధులు దరిచేరకుండా టీకాలు కాపాడతాయని అన్నారు.

# బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది

**14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది**

. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు. వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.



## వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

**టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు**
**మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్**

వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో తాను ఆడిన మూడో మ్యాచ్‌లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్‌తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్ పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి.అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్‌పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్‌లో అర్థం అయ్యేలా వివరించాడు.'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి. ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్ గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్‌లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్‌లో ప్రత్యేక దృష్టి పెడతారు. వాళ్ల ఆటపై అవగాహన వస్తుంది. ఈ క్రమంలోనే ఆయా ప్లేయర్లకు ఓ వ్యూహంతో బంతులేస్తారు"ఓ సీజన్‌లో రాణించిన ఆటగాళ్లు, నెక్స్ట్ సీజన్‌లో విఫలమవడానికి ఇదే కారణం. అందుకే వైభవ్ ఇంకో సీజన్ ఆడాలి. వచ్చే సీజన్‌లో దాదాపు అన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం కూడా అతడికి ఉంటుంది. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్‌లోనూ ఆడతాడు. అందుకే నెక్స్ట్ ఐపీఎల్ సీజన్ ముగిసేదాకా వేచి చూద్దాం' అని గావస్కర్ అన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్‌లో వైభవ్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 209.72 స్ట్రైక్ రేట్‌తో 151 పరుగులు చేశాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో వైభవ్‌ను రాజస్థాన్ రాయల్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు.

# మరో కీలక రికార్డుకు చేరువలో కోహ్లీ

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 జోరుగా సాగుతోంది. నేడు(మే 3) చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో అందరి చూపు ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీపైనే ఉంటుంది. చెన్నైతో జరగనున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కీలక రికార్డును సృష్టించే అవకాశం ఉంది. ఈ రోజు 51 పరుగులు చేయడం ద్వారా కింగ్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును కూడా బ్రేక్ చేయగలడు.ఐపీఎల్‌లో ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ డేవిడ్ వార్నర్ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది.**


ప్రస్తుతం అత్యధిక పరుగుల రికార్డు డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. డేవిడ్ వార్నర్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన 26 మ్యాచ్‌ల్లో 1134 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ చెన్నైతో జరిగిన 34 మ్యాచ్‌ల్లో 37.37 సగటు, 125.46 స్ట్రైక్ రేట్‌తో 1084 పరుగులు చేశాడు. ఇందులో 9 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ బెస్ట్ స్కోరు 90 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ 51 పరుగులు చేస్తే వార్నర్ రికార్డు బ్రేక్ అవుతుంది.ఐపీఎల్‌లో ఒక జట్టుపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు వీరే..

1. డేవిడ్ వార్నర్ – 1134 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
2. విరాట్ కోహ్లీ – 1130 పరుగులు (ఢిల్లీ క్యాపిటల్స్‌పై)
3. విరాట్ కోహ్లీ – 1104 పరుగులు (పంజాబ్ కింగ్స్‌పై)
4. డేవిడ్ వార్నర్– 1093 పరుగులు (కేకేఆర్ పై)
5. విరాట్ కోహ్లీ – 1084 పరుగులు (సీఎస్కేపై)
6. రోహిత్ శర్మ– 1083 పరుగులు (కేకేఆర్‌పై)

1100 పరుగులు చేరుకోవడానికి చేరువలో విరాట్ కోహ్లీ

ఐపీఎల్‌లో చాలా పరుగులు చేసిన విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఒక జట్టుపై రెండుసార్లు 1100 ప్లస్ రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. ఇప్పుడు విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్‌పై కూడా 1100 పరుగులు పూర్తి చేయగలడు. దీనికి వారికి 16 పరుగులు మాత్రమే అవసరం. ఐపీఎల్ 2025లో విరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 63.29 సగటుతో 443 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ 39 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు.





# హైదరాబాద్‌కి ఇంకా ఛాన్స్ ఉందా?

ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు. అప్పుడే సన్ రైజర్స్ 14 పాయింట్లతో టాప్ 4లో ఉంటుంది. ఇక్కడ నెట్ రన్ రేట్ అత్యంత కీలకం. రన్ రేట్ మెరుగ్గా లేనట్లయితే అసాధ్యం. ఈ లెక్కన హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపైనా ఆధారపడాల్సింది. ముఖ్యంగా ముంబై, ఆర్సీబీ , గుజరాత్, పంజాబ్ తదుపరి మ్యాచ్‌ల ఫలితాలు సన్ రైజర్స్ క్వాలిఫైయింగ్ అవకాశాలపై ప్రభావం చూపుతాయి. హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ లు ఢిల్లీ, కోల్‌కతా, ఆర్సీబీ, లఖ్ నవూ జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో ఒక్క మ్యాచులో ఓడినా సన్ రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత ఏడాది ఆర్సీబీ ఒక్క శాతం అవకాశంను కూడా వదలకుండా పోరాడి టాప్ 4లోకి దూసుకువచ్చింది. ఈసారి అదే స్పూర్తితో సన్ రైజర్స్ పోరాడితే ప్లే బెర్త్ ఖాయం చేసుకోవడం పక్కా. అయితే ఈ ప్రెడిక్షన్ కాస్త కష్టంగానే ఉన్నా అసాధ్యమేమీ అవ్వదు. ఐపీఎల్ వంటి టోర్నీలో చివరి వరకు ఏదైనా జరగవచ్చు. అందుకే సన్ రైజర్స్ పట్టు వదలకుండా పోరాడాల్సి ఉంది.

## ప్లే ఆఫ్ రేసులో ఆ నాలుగు జట్లు!?

ఐపీఎల్ 2025 సీజన్ 18లో ఇప్పటి వరకు 51 మ్యాచ్‌లు జరిగాయి. అట్టడుగున ఉన్న జట్ల సంగతి పక్కనబెడితే మిగిలిన జట్లలో ప్లే ఆఫ్ ఎవరు చేరుతారనేది ఆసక్తి కల్గిస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ తరువాత ఇది మరింత రసవత్తరంగా మారింది. ఐపీఎల్ 2025 సీజన్ 18 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు త్వరలో ప్రారంభం కానున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన 51వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ విజయంతో ప్లే ఆఫ్ రేసు ఆసక్తిగా మారింది. పది మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ టైటాన్స్ 7 విజయాలతో ఏకంగా రెండో స్థానానికి చేరింది. మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటి గెలిస్తే చాలు గుజరాత్ ప్లే ఆఫ్‌కు చేరుతుంది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆడిన 10 మ్యాచ్‌లలో 6 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిచినా 14 పాయింట్లు లభిస్తాయి. ప్లే ఆఫ్ అవకాశాలు ఈ జట్టుకు దాదాపుగా పోయినట్టే.

ముంబై ఇండియన్స్ 11 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
గుజరాత్ టైటాన్స్ 10 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 10 మ్యాచ్‌లలో 14 పాయింట్లు
పంజాబ్ కింగ్స్ 10 మ్యాచ్‌లలో 13 పాయింట్లు
ఢిల్లీ కేపిటల్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 12 పాయింట్లు
లక్నో సూపర్ జెయింట్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 10 పాయింట్లు
కోల్‌కతా నైట్‌రైడర్స్ 10 మ్యాచ్‌లలో 9 పాయింట్లు
రాజస్థాన్ రాయల్స్ జట్టు 11 మ్యాచ్‌లలో 6 పాయింట్లు
సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 10 మ్యాచ్‌లలో 6 పాయింట్లు
చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 10 మ్యాచ్‌లలో 4 పాయింట్లు

ఇప్పటి వరకు ఉన్న పాయింట్ల లెక్కల ప్రకారం ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు మరో మ్యాచ్ గెలిస్తే చాలు ప్లే ఆఫ్ కు చేరిపోతాయి. ఇక పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 పాయింట్లు, ఢిల్లీ కేపిటల్స్ 4 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. నాలుగో ప్లే ఆఫ్ స్థానం కోసం పంజాబ్ కింగ్స్ లెవెన్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ మధ్య గట్టి పోటీ ఉండవచ్చు. ఈ రెండు జట్లలోనే ఒక జట్టుకు నాలుగో ప్లే ఆఫ్ స్థానం ఖాయం కానుంది.

# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?

మ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్– పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్ సెప్టెంబర్‌లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్– పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్‌లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్‌లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్‌కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్‌లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్ దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్– పాక్ ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్‌గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్‌తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు.






# ఇంగ్లండ్ పర్యటనకు షమీ కష్టమే

**షమీ పేలవ ప్రదర్శనపై ఆకాశ్ చోప్రా ఆందోళన**

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేసర్ మహమ్మద్ షమీ పేలవ ప్రదర్శనపై టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సీజన్‌లో షమీ తీవ్రంగా నిరాశపర్చాడన్నాడు. షమీ వైఫల్యం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని అతని స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ దారుణంగా విఫలమయ్యాడు. 3 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 48 పరుగులు ఇచ్చాడు. దాంతో అతనికి మరో ఓవర్ ఇచ్చేందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భయపడ్డాడు. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించింది. రూ. 10 కోట్ల భారీ ధర పెట్టి షమీని కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నిరాశే ఎదురైంది. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలు దెబ్బతీసింది.ఇప్పటి వరకు ఆడిన 9 మ్యాచ్‌ల్లో షమీ 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న తొలి భారత పేసర్‌గా చెత్త రికార్డ్‌ను మూటగట్టుకున్నాడు. మహమ్మద్ షమీ ప్రదర్శనపై ఓ ఛానెల్‌లో మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. అతను ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు.'మహమ్మద్ షమీ ఐపీఎల్ ఫామ్ ఆందోళనకు గురి చేస్తోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో షమీ లేకపోవడంతో బుమ్రా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఆ సిరీస్‌లో షమీ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అంతా అనుకున్నారు. కానీ ప్రస్తుతం షమీ ఫామ్ చూస్తుంటే ఆందోళనగా ఉంది. షమీ బౌలింగ్‌లో పేస్ తగ్గింది. సరైన లెంగ్త్‌ల్లో బౌలింగ్ చేయడం లేదు. షమీ ప్రధాన బలమే పేస్. లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్. కానీ అతని బౌలింగ్‌లో నిలకడ లోపించింది. ఒకే ప్రదేశంలో బంతులు వేయలేకపోతున్నాడు. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ షమీ ఇలాంటి బౌలింగ్‌తో ఎలా రాణిస్తాడు? గాయం తర్వాత షమీ ఇలా బౌలింగ్ చేయడం తీవ్ర నిరాశకు గురి చేసింది. గాయం నుంచి కోలుకొని గతేడాదిగా ఆడుతున్నా.. అతను ఇంకా రిథమ్ అందుకోలేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ.. ఐపీఎల్‌లో మాత్రం అంచనాలను అందుకోలేకపోయాడు. అతని ఐపీఎల్ ప్రదర్శన ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులోని షమీ స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.'అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు.

సాక్ష్యం
CINEMA
హైదరాబాద్
శుక్రవారం, 02 మే 2025


# సింగిల్ నా కెరీర్ లో చాలా స్పెషల్ మూవీ

## గీతా ఆర్ట్స్ బ్యానర్ ద్వారా తెలుగులో పరిచయం కావడం నా అదృష్టం
## సినిమా ఫన్ రైడ్ లా ఉంటుంది: హీరోయిన్ ఇవానా



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఇవానా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
–డైరెక్టర్ కార్తీక్ గారు ఒకరోజు కాల్ చేసి ఈ సినిమా గురించి చెప్పారు. కథ విన్నాను. చాలా నచ్చింది. శ్రీ విష్ణు గారు. వెన్నెల కిషోర్ గారు, కేతిక గారు ఇలా చాలా అద్భుతమైనటువంటి నటులు ఉన్నారు. గీత ఆర్ట్స్ లాంటి గొప్ప సంస్థ ఉంది. నేను తెలుగులోకి రావడానికి ఇదే యాప్ట్ అనిపించి చేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**
–ఇందులో హరిణి అనే పాత్రలో కనిపిస్తాను. నాది చాలా జోవియల్ అండ్ ప్లజెంట్ క్యారెక్టర్. హరిణి డాన్సర్. తన క్యారెక్టర్ లో చాలా ఎమోషన్ ఉంటుంది. ఫ్యామిలీ అటాచ్మెంట్ ఉంటుంది. తాను ఎవరినైనా ఇష్టపడితే వాళ్లకోసం ఏదైనా చేయడానికి సిద్ధపడుతుంది. ఈ క్యారెక్టర్ ని ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశాను.

–ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి చాలా ప్రయత్నించాను. నా కోయాక్టర్స్ చాలా హెల్ప్ చేశారు. నేను సెట్స్ లో తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నించేదాన్ని. తెలుగు బ్యూటిఫుల్ లాంగ్వేజ్.

–శ్రీ విష్ణు గారు తెలుగుని చాలా స్పీడ్ గా మాట్లాడుతారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు నాకు మొదట్లో అర్థమయ్యేది కాదు. తర్వాత మెల్లమెల్లగా అలవాటు పడ్డాను. ఆయన చాలా సపోర్ట్ చేశారు.

**ఇది ఎలాంటి సినిమా ?**
–ఇది చాలా ఫన్ మూవీ, ఫ్యామిలీ అందరితో కలిసి థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేయొచ్చు. లాఫ్ రైడ్ లా ఉంటుంది. ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా.
కచ్చితంగా చాలా మంచి స్టార్ట్ అవుతుందని భావిస్తున్నాను.ఈ సినిమా నా కెరియర్ లో చాలా స్పెషల్ ప్లేస్ ఉంటుంది. నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. నా క్యారెక్టర్ డాన్సర్ అని తెలిసిన పుడు చాలా ఆనందంగా అనిపించింది.

–ఇది అందరికీ కనెక్ట్ అయ్యే సబ్జెక్టు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న వెంటనే నాకు చాలా ఎక్సైటింగ్ అనిపించింది ఆ ఎక్సైట్ మెంట్ ఆడియన్స్ లో కూడా ఉంటుందని నా నమ్మకం.

**మీరు ప్రెస్ మీట్ కి వచ్చినప్పుడు అందరూ బుజ్జి కన్నా అని పిలవడం ఎలా అనిపించింది?**
–చాలా ఆనందంగా అనిపించింది. అది లవ్ టు డే సినిమాలో నా క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ పేరుతో ఆడియన్స్ నన్ను పిలవడం చాలా ఆనంది ఆనందాన్నిచ్చింది. ఒక క్యారెక్టర్ పేరుని గుర్తుపెట్టుకుని పిలవడం కంటే ఒక నటికి అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. అలా పిలిచిన ప్రతిసారి నేను చాలా ఎంజాయ్ చేస్తాను.

**శ్రీ విష్ణు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది**
–శ్రీ విష్ణు గారు చాలా కూల్ పర్సన్ . ఆయన చాలా సైలెంట్ గా ఉంటారు. కాస్త ఇంట్రో వర్ట్ అనిపిస్తారు. కానీ కిషోర్ గారితో కలిసినప్పుడు మాత్రం చాలా హిలేరియస్ గా ఉంటారు. శ్రీ విష్ణు గారు నాకు డైలాగ్స్ రాసి ఇవ్వడం వెరీ మెమరీబల్ ఎక్స్పీరియన్స్ . అలాగే కేతిక శర్మ గారితో కూడా వర్క్ చేయడం వెరీ ఫన్ ఎక్స్పీరియన్స్.

**గీత ఆర్ట్స్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
–గీత ఆర్ట్స్ వెరీ పాపులర్ బిగ్ ప్రొడక్షన్ కంపెనీ. అలాంటి ఒక ప్రతిష్టాత్మకమైనటువంటి సంస్థలో నా తొలి తెలుగు సినిమా కావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**డైరెక్టర్ కార్తీక్ గారి గురించి ?**
–కార్తీక్ గారు తమిళ్ పర్సన్. ఆయనతో నేను తమిళ్ నే మాట్లాడేదాన్ని. చాలా కంఫర్టబుల్ గా ఉండేది. ఆయన చాలా క్లియర్ విజన్ ఉన్న డైరెక్టర్. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్.

**సినిమా మ్యూజిక్ గురించి?**
–సినిమాలో చాలా బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు చాలా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. మిగిలిన పాటలు కూడా చాలా బ్యూటిఫుల్ గా ఉండబోతున్నాయి. మ్యూజిక్ కి ఈ సినిమాలో చాలా స్పెషల్ ప్లేస్ ఉంది.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ కి మీ రియల్ లైఫ్ కి ఎలాంటి సిమిలారిటీస్ ఉన్నాయి?**
–హరిణి డాన్సర్. నాకు కూడా డాన్స్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమాలో తన క్యారెక్టర్ డాన్స్ అని తెలిసిన తర్వాత మళ్లీ డాన్స్ క్లాసెస్ కి వెళ్లి ప్రాక్టీస్ చేశాను నేను భరతనాట్యం నేర్చుకున్నాను.

**మీకు డ్రీమ్ రోల్, జోనర్ ఏమైనా ఉందా ?**
–ప్రత్యేకంగా ఏమీ లేదు. నేను చెల్లిగా, ప్రియురాలిగా ఇలాంటి పాత్రలు చేశాను. రాబోయే సినిమాల్లో కూడా జీవితానికి సంబంధించి పాత్రలు, రియల్ లైఫ్ కి రిలేటబుల్ గా ఉండే క్యారెక్టర్స్ చేయాలని ఉంది.

**మీరు చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ స్టార్ట్ చేశారు కదా ?**
–అవును, అయితే సినిమాలని సీరియస్ గా తీసుకున్నది మాత్రం లవ్ టుడే తర్వాతే. చదువు ముందుగా పూర్తి చేయాలనేది నా ఉద్దేశం. ఇప్పుడు కూడా మాస్టర్స్ చేస్తున్నాను.

**మీ నెక్స్ట్ ప్రాజెక్ట్స్ ఏమిటి**
–తమిళ్ తో పాటు తెలుగులో సినిమాలు చేస్తున్నాను.

# ఓటీటీలో యాభై మిలియన్‌ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో సన్సేషన్ సృష్టిస్తున్న 'టుక్ టుక్' చిత్రం

వైవిధ్యమైన సినిమాలకు, న్యూ కాన్సెప్ట్‌లకు, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలకు తెలుగులో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. ఈ కోవలోనే ఇటీవల థియేటర్‌లో విడుదలై ఓ కొత్త అనుభూతిని పంచిన 'టుక్ టుక్' చిత్రం ఇప్పుడు ఓటీటీ అమోజాన్ ప్రైమ్‌లో స్ట్రీమ్ అవుతోంది. ఓటీటీలో కూడా ఈ చిత్రానికి అనూహ్యమైన స్పందన వస్తోంది. ముఖ్యంగా అమోజాన్ టాప్ ట్రెండింగ్ సినిమాల్లో టాప్ టెన్‌గా ఉండటంతో పాటు ఇప్పటి వరకు యాభై మిలియన్‌ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో సరికొత్త సంచలనం సృష్టించింది. ఓ చిన్న



సినిమాకు ఓటీటీలో ఇలాంటి ఆదరణ లభించడం చాలా అరుదుగా జరగుతోంది. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. చిత్రవాహిని మరియు ఆర్ వై జి సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణలు నిర్మించారు. నిర్మాతలు మాట్లాడుతూ థియేటర్‌తో పాటు మా సినిమాకు ఓటీటీలో కూడా మంచి ఆదరణ లభించడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో ఉన్న సూపర్ నేచురల్, మ్యాజికల్ పవర్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ అందర్ని అలరిస్తుంది. ముఖ్యంగా చిత్రంలో స్కూటర్ మ్యాజిక్ పవర్స్‌ను పెద్దలతో పాటు పిల్లలు కూడా ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు ఓటీటీలో 50 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో టాప్ టెన్‌లో ఉంది. . ఈ సినిమాలో ఉన్న ఫాంటసీ, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్నాయి. ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోంది'' అన్నారు.

# రెట్రో మూవీ ఈవెంట్ లోని తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన హీరో విజయ్ దేవరకొండ



సూర్య హీరోగా నటించిన రెట్రో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు హీరో విజయ్ దేవరకొండ. ఈ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాటల్లో ట్రైబ్ అనే పదం వచ్చింది. ఈ మాటను కొందరు అపార్థం చేసుకుని హర్ట్ అయ్యారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో విజయ్ దేవరకొండ తన మాటలపై స్పష్టత ఇచ్చారు. ట్రైబ్ అని తను వాడిన పదం వెనక ఉద్దేశం భూమ్మీద తొలినాళ్లలో మనమంతా తెగలుగా, జాతులుగా ఉన్నామని చెప్పడమే కానీ అందులో షెడ్యూల్ ట్రైబ్స్ గురించి కాదని విజయ్ వివరణ ఇచ్చారు. షెడ్యూల్ ట్రైబ్స్ వారిని తాను ఎంతగానో గౌరవిస్తానని, ప్రేమిస్తానని, వారూ మన సమాజంలో ఒక ముఖ్య భాగమని భావిస్తానని విజయ్ దేవరకొండ తన తాజా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా వెల్లడించారు.
విజయ్ దేవరకొండ స్పందిస్తూ – రెట్రో ఈవెంట్ లో నేను మాట్లాడిన మాటలు కొందరిని ఇబ్బంది పెట్టాయనే విషయం నా దృష్టికి వచ్చింది. కానీ నా మాటల్లో ఎవరినీ బాధ పెట్టాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. షెడ్యూల్ ట్రైబ్స్ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ. నేను మన సమాజంలో ఐక్యత ఉండాలి, ఒక్కటిగా మనమంతా ముందుకెళ్లాలనే చెప్పాను. దేశమంతా ఒక్కటిగా నిలబడాలని మాట్లాడాను. మానవ జాతి తొలినాళ్లలో మన ట్రైబ్స్, క్లాన్స్ గా ఉండేవాళ్లం. ఆ ఉద్దేశంతో ట్రైబ్ అనే మాట వాడాను. ఈ మాటకు ఎవరైనా హర్ట్ అయితే చింతిస్తున్నాను. శాంతి, పురోభివృద్ధి, ఐక్యత కోసం నా సినిమా మీడియంను ఉపయోగిస్తాను. అన్నారు.

# ఇండియన్ సెన్సిబిలిటీస్‌తో కూడిన ఇంటర్నేషనల్ ఫిలిం.. అందరూ ఓ కొత్త విజువల్ వండర్ చూడబోతున్నారు: ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్.



'భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సెన్సేషనల్ చిత్రం ప్రకటన ఇటీవల అధికారికంగా వచ్చేసింది. ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రెస్టేజియస్‌గా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ సినిమా పరిశ్రమనలో నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందర్ని సర్‌ప్రైజ్ చేసిన సంగతి విదితమే. కాగా ఈ వీడియోకు వచ్చిన స్పందన అంతా ఇంతా కాదు. ఈ ఇద్దరి సన్సేషన్ కలయికలో రాబోతున్న సినిమా ఎలా వుండబోతుందనే ఓ ఊహకు ఈ వీడియో ఊతం ఇచ్చింది. ఈ వీడియో చూసిన వాళ్లందరూ ఏదో అద్భుతంగా జరగబోతుందని ముందే ఊహించేసుకున్నారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ (జవాన్, థెరి, బిగిల్, మెర్సల్ వంటి చిత్రాలతో ప్రఖ్యాతి గాంచినవాడు); పుష్ప చిత్రంతో దేశవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించిన, జాతీయ అవార్డు గ్రహీత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్; మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్.ప్రస్తుతం ప్రాజెక్ట్ A22 x A6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది. ఈ ప్రత్యేక వీడియో చూసిన అందరూ ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ మ్యాజిక్ జరగబోతుందని, ఈ చిత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాలీవుడ్ స్థాయి మేకింగ్ ఉండబోతుందని అర్థమవుతోంది. సంచలన దర్శకుడు అట్లీ తొలిసారిగా తెలుగులో రూపొందిస్తున్న అంతర్జాతీయ పాన్ ఇండియా సినిమా ఇది. అయితే ఈ చిత్రానికి సంబంధించి తొలిసారిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఇటీవల ముంబయ్‌లో జరిగిన వేవ్స్ సమ్మిట్ వేదికగా తన మనసులోని భావాలను పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ "అట్లీ దర్శకత్వంలో నా 22వ సినిమా చేస్తున్నాను. దర్శకుడు అట్లీ చెప్పిన ఐడియా నాకు చాలా బాగా నచ్చింది. వినగానే నన్ను ఆ లైన్ ఎంతగానో ఆకట్టుకుంది. ఇండియన్ సినిమాలో ఓ కొత్త విజువల్ వండర్ చూడబోతున్నారు. విజువల్ ఎఫెక్ట్సలో ఆడియన్స్‌కు ఈ సినిమా నెక్స్ట్ లెవల్ అనుభూతిని పంచుతుంది. AA22 ★ A6 పూర్తిగా ఇండియన్ సెన్సిబిలిటీస్ తో కూడిన ఇంటర్నేషనల్ ఫిలిం, లోకల్ నుంచి గ్లోబల్, యూనివర్సల్ స్థాయికి తీసుకెళ్ళాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. టెక్నాలజీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని" అన్నారు.

# ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ నిర్మించిన హారర్-కామెడీ 'శుభం' ప్రమోషనల్ సాంగ్ 'జన్మ జన్మల బంధం' విడుదల

ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం 'శుభం'. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన 'శుభం' ట్రైలర్‌కు విశేషమైన స్పందన వచ్చింది. మేకర్స్ ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మొదటి సింగిల్ 'జన్మ జన్మల బంధం'ను విడుదల చేశారు.ఇది



ప్రమోషనల్ వైబ్ కోసం రూపొందించి ఓ ఎనర్జిటిక్ రీమిక్స్ పాట. నిర్మాతతో పాటు ప్రధాన తారాగణం ఈ ప్రమోషనల్ సాంగ్‌లో కనిపిస్తారు. ఈ సాంగ్‌లో సమంత అందరి దృష్టిని ఆకర్షించేలా ఉన్నారు. టీం అంతా కూడా ఫుల్ వైబ్‌లో ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఈ ప్రమోషనల్ సాంగ్ బీట్ చాలా హుషారుగా ఉంది.నవ్వు, భయం ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను 'శుభం'లో పొందు పర్చారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ వంటి వారు నటించారు. మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోన్న 'శుభం' ఈ వేసవికి ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం కానుంది.

# హిట్ 3'కి మా అంచనాలకు మించి ఆడియన్స్ వస్తున్నారు

## ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా సర్ ప్రైజింగ్ గా అనిపించింది: డైరెక్టర్ శైలేష్ కొలను



నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శైలేష్ కొలను విలేకరలు సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**నాని గారిని ఎంత వైలెంట్ గా చూపించాలని దసరా చూసిన తర్వాత అనిపించిందా?**
–హిట్ సెకండ్ పార్ట్ లోనే నాని గారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో చివర్లో ఒక గ్లింప్స్ లాగా చూపించా. అర్జున్ సర్కార్ ఎలా ఉంటాడో అప్పుడే ఆడియన్స్ కి ఒక అవగాహన వచ్చింది. ఈ తరహా పాత్రకు ఎలాంటి క్యారెక్టరైజేషన్ కావాలో అలా డిజైన్ చేయడం జరిగింది.

–ఈ సినిమాకి ఒక టార్గెట్ ఆడియన్స్ ఉంటారని ముందు అనుకున్నాం. అయితే అర్జున్ సర్కార్ క్యారెక్టర్ లేడీస్ కి ఎక్కువగా నచ్చడం మాకు సర్ప్రైజింగ్ గా అనిపించింది అనిపిస్తుంది. మేమైతే ఒక టార్గెట్ ఆడియన్స్ అనుకున్నాము. మా అంచనాలకు దాటి ఆడియన్స్ వస్తున్నారు. ముఖ్యంగా థియేటర్స్ లోకి ఫ్యామిలీస్ వచ్చేస్తున్నారు. పిల్లల్ని తీసుకు రావడం లేదు. అదొక గుడ్ థింగ్.

–గత రెండు రోజులుగా థియేటర్స్ విజిట్ చేస్తున్నాం. చాలామంది లేడీస్ థియేటర్స్ రావడం గమనించాం. బహుశా నాని గారిని అలాంటి డిఫరెంట్ క్యారెక్టర్జేషన్లో చూడడానికి ఒక ఎక్సైట్మెంట్ వస్తున్నారు.

**ఇంత వైలెంట్ క్యారెక్టర్ చెప్పినప్పుడు నాని గారి ఫస్ట్ రియాక్షన్ ఏంటి?**
–ప్రిమైజ్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. కథ బాగా చెప్పగలిగితే అద్భుతంగా ల్యాండ్ అవుతుందని ముందే అనుకున్నాం. ఈ క్యారెక్టర్ మీద నాకు, నాని గారికి దటి నుంచి నమ్మకం వుంది. అది కరెక్ట్ ప్లేస్ లో ల్యాండ్ అయింది.ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది.

**ఇందులో డార్క్ వెబ్ ని ఎక్స్ప్లోర్ చేశారు కదా.. దాని గురించి ?**
–డార్క్ వెబ్ బిగ్ ప్రాబ్లమ్ ఇన్ ఇండియా. చాలా ఇల్లీగల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. సైబర్ డిపార్ట్మెంట్ దీని మీద వర్క్ చేస్తోంది. ఈ సినిమా కోసం కూడా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు చాలా హెల్ప్ చేశారు. డార్క్ వెబ్ గురించి చాలా ఇన్ఫర్మేషన్ ఇచ్చారు.

**హిట్ 4లో కార్తీ గారిని ఎలా చూపించబోతున్నారు ?**
–క్యారెక్టర్ ఏంటి అనేది నాకు ఐడియా ఉంది. ఆల్రెడీ సినిమాలో చూపించాం తనకి క్రికెట్ అంటే ఇష్టం బెట్టింగ్స్ వేస్తుంటాడు. ఆ క్యారెక్టర్ కొంచెం రూటెడ్ గా ఉండబోతుంది. క్యారెక్టర్ లో ఫన్ కూడా ఉంటుంది.

**రావు రమేష్ గారి గురించి?**
–రావు రమేష్ గారు చాలా కైండ్. ఆయన హిట్ 2లో చేశారు. ఆ డివిజన్ కి అయిన హెడ్ కాబట్టి ఆ క్యారెక్టర్ నే చూపించాలి. ఆయన కథ కూడా వినకుండా ఎంత చిన్న క్యారెక్టర్ అయినా వచ్చి చేస్తానని చెప్పారు. అలాగే సముద్రఖని గారు కూడా చిన్న క్యారెక్టర్ అయినప్పటికీ చాలా ఇంపాక్ట్ ఫుల్ గా చేశారు. ఆయన కనిపించిన ప్రతిసారి స్క్రీన్ మీద ఒక ఇంపాక్ట్ ఉంటుంది. ఇందులో కనిపించిన ప్రతి క్యారెక్టర్ ఒక పర్పస్ తో ఉన్నదే.

**సినిమా క్లైమాక్స్ లో కొన్ని క్యామియోస్ ఉన్నాయి కదా.. విశ్వక్ గారిని చూపిస్తే ఎలా ఉండేది?**
– కథలో ఒక క్యారెక్టర్ రావడం ఆర్గానిక్ గా ఉండాలి. హిట్ 6 లేదా 7 లో అందరి హీరోల్ని ఒక ఫ్రేమ్ లోకి తీసుకురావాలనే ఒక ఇమేజ్ నాకు ఉంది. విశ్వక్ ని ఇంకా బిగ్గర్ కాన్వాస్ లో చూపించాలనే ఆలోచన వుంది.

**చాగంటి వారి వాయిస్ ఎవరి గురించి ?**
–చాగంటి గారి వాయిస్ ఓవర్ వాడడం వలన సినిమాకి ఒక ఇంట్రెస్టింగ్ టింజ్ వచ్చింది. నిజంగా క్వైట్ కాంట్రస్ట్ ఇమేజ్ కి ఆ వాయిస్ వాడడం ఒక గూస్ బంప్ మూమెంట్. ఈ సినిమా ఐడియా చాగంటి గారికి చెప్పాను. ఆయనకి నచ్చి ఆ వాయిస్ ఇచ్చారు.

**వెంకటేష్ గారితో మరో సినిమా చేసే ఆలోచన ఉందా?**
–వెంకటేష్ గారితో మరో సినిమా చేసి ఆయనకి ఒక పెద్ద హిట్ ఇవ్వాలనే కోరిక ఉంది. ఆయన నాకు చాలా ఇష్టమైన మనిషి. సినిమా రిలీజ్ అయిన తర్వాత వెంకటేష్ గారు నాతో ప్రతిరోజు ఫోన్లో మాట్లాడేవారు. మా అబ్బాయి ఉంటే వెంకటేష్ గారికి ఇష్టం. మా అబ్బాయి వీడియోలు ఫోటోలు వెంకటేష్ గారికి సెండ్ చేస్తుంటాను. ఆయన కూడా రిప్లై ఇస్తుంటారు. మా మధ్య సినిమాకి మించిన బాండింగ్ ఏర్పడింది.

**హీరోయిన్ శ్రీనిధి శెట్టి గురించి?**
నేను అనుకున్న క్యారెక్టర్ కి శ్రీనిధి శెట్టి యాప్ట్. తను అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఆమె పెర్ఫార్మెన్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**నెక్స్ట్ సినిమా ఇంతకంటే వైలెంట్ గా ఉంటుందా?**
–హిట్ ఫ్రాంచైజీలో ఆ కథకి ఏది అవసరమో ఆ ఎలిమెంట్ ని చేసుకుంటూ వెళ్లడం నా ఉద్దేశం. హిట్ వన్ కంప్లీట్ గా ఇన్వెస్టిగేషన్. హిట్2 ఒక సైకో కిల్లర్ చుట్టూ నడిచే కథ. హిట్ 3 ఒక నేషనల్ లెవెల్ క్రైమ్. ప్రతి మూమెంటు విజిల్ కొట్టేలాగా ఉండాలనే ఉద్దేశంతో రాసిన సినిమా ఇది. హిట్ 4 వేరే ఎలిమెంట్స్ తో ఉండొచ్చు.

**మిక్కిజే మేయర్ గురించి ?**
మిక్కీ జే మేయర్ గారు ఈ సినిమాకి పర్ఫెక్ట్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు. మ్యూజిక్ చాలా ఫ్రెష్ గా ఉంటుంది. సౌండ్ ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇచ్చింది.

**పెహల్గామ్ లో ఈ సినిమా షూట్ చేశారు కదా..ఇప్పుడు అక్కడ ఒక విషాదకరమైనటువంటి దుర్ఘటన జరిగింది..ఎలా అనిపిస్తుంది ?**
–పెహల్గామ్ అంటే మనసులో ఒక అందమైన అనుభూతి. మేము అక్కడ ఒక రెండు కిలోమీటర్ల దూరంలోనే కొన్ని బ్యూటిఫుల్ విజువల్స్ ని షూట్ చేశాం. ఇలాంటి దారుణమైన ఘటన జరగడం మనసును కలిచి వేసింది. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి.

**నాని గారు ప్రొడ్యూసర్, హీరో అవడం మీకు ఎంత మేరకు కలిసి వచ్చింది?**
చాలా కలిసొచ్చింది. ఆయనకి సినిమాకి ఏం కావాలో తెలుసు. వాల్ పోస్టర్ నాకు హోం బ్యానర్లు లాంటి ప్రొడక్షన్ హౌస్.

**మీ సినిమాల్లో ఇన్వెస్టిగేషన్ ప్రొసీజర్ చాలా డీటెయిల్ గా ఉంటుంది.. దానికి కారణం?**
నేను సిడ్నీలో చదువుకుంటున్న రోజుల్లో ఒక లైబ్రరీ ఉండేది. చాలా పుస్తకాలు అక్కడ అందుబాటులో ఉండేవి. ఖాళీ సమయంలో క్రైమ్ సంబంధించిన చాలా పుస్తకాల్ని చాలా క్షుణ్ణంగా చదువుకున్నాను. ఆ నాలెడ్జ్ ఈ డీటెయిల్ కి ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

**మీరు ఏదైనా ఒక డిఫరెంట్ జానర్ లో సినిమా రాయాలని చూస్తున్నారా?**
–నెక్స్ట్ మూడు నాలుగు నెలలు సిడ్నీలో కూర్చుని ఒక రొమాంటిక్ కామెడీ రాసుకోవాలని ఉంది. నా లోపల ఉన్న కామెడీని బయటికి తీసుకొచ్చి ఏదో ఒకటి రాయాలని ఉంది. మరి అది ఎంతవరకు కుదురుతుందో చూడాలి.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756